1489

1489

OFFICE OF THE REGISTRAR OF BOOKS
8 MAR 1934
LONDON

వలయువారు :—

గోవింద రాజు
వేంకటరామా రావు,
గవర్నరుపేట,
బెజవాడ.

అనివార్యమవలెను.



ఆంధ్ర గ్రంథాలయ
ముద్రాక్షరశాల,
బెజవాడ.
1934.

బసవరాజు అప్పారావు

గీతములు : : : :



స్మృతి ముద్రణము

S. NO: 2533
ACC NO: 26395.

అప్పారావు మెమోరియల్ కమిటీ వారిచే ప్రకటితము.


బెజవాడ.

1934

సర్వస్వామ్యసంకలితము.] [వెల అణాలు 8.

ر

ಶ್ರೀಮತಿ ಅಂಬಿಕಾ ರಾವ್



శ్రీశేషులగు

బసవరాజు వేంకట అప్పారావుగారు, బి. ఏ., బి. యల్.

జననము 13–12–1894 – నిర్యాణము 10–6–1933.

ఈ కవి ఆంధ్రనియోగిబ్రాహ్మణుడు, కౌశికసగోత్రుడు, తండ్రి పిచ్చయ్యగారు, తల్లి వెంకమ్మగారు. కృష్ణాజిల్లాలో బెజవాడ దగ్గరనున్న పటమట గ్రామమున మేనమామలగు గోవిందరాజులవారియింట పుట్టి పెరిగెను.

ఈతడు ఆరవఫారమువరకును బెజవాడ C. M S. హైస్కూలులో చదివి 1912 లో స్కూలు ఫైనలు పరీక్షలో నుత్తీర్ణుడయ్యెను. తరువాత చెన్నపురిలోని ప్రెసిడెన్సికళాశాలలో చదివి 1916 లో బి. ఏ. పట్టము నందినాడు. తదుపరి కొన్నాళ్లు ఆంధ్రపత్రికకును కొన్నాళ్లు భారతికిని సహాయసంపాదకుడుగ నుండెను. 1926 లో బి. యల్. పట్టమునంది 1927 లో బెజవాడలో న్యాయవాదవృత్తిలో ప్రవేశించెను. 1932 సం వత్సరాంతమున న్యాయవాదవృత్తి చాలించి పత్రికానిర్వహణోద్యోగమున జేరదలచి ఢిల్లీకి వెళ్లెను. అచ్చటనే మనోవైకల్యము గలిగి స్వగ్రామమునకు వచ్చి కొన్ని నెలలలోనే ఈశ్వరసాన్నిధ్యము జేరెను.

ఈతడు బి. ఏ. చదువుచుండగనే తన మేనమామకూతురై యగు శ్రీ వేంకటరాజ్యలక్ష్మమ్మగారిని పరిణయమయ్యెను. ఈదంపతుల కొక కూతురెయు నొకకొమారుడును గలిగిరిగాని బాల్యమునసే మరణించిరి.

అప్పారావు వాయుసందేశ మను పద్యకావ్యమును రచియించెనుగాని దాని ప్రాతప్రతి కనపడలేదు. ఈతని వచనరచనలలో ఆంధ్రకవిత్వచరిత్రము చ్చుపడినదిగాని ఆంధ్రరత్న చరిత్రము, అరేబియన్ నైట్సుకథలుఅచ్చుకాలేదు.

దేశాటనమన్నను, వినోదగోష్ఠియన్నను, కవిత్వమన్నను, అప్పారావుకు ప్రీతి. ఈతడు దర్శించని మహానగరముగాని, పుణ్యక్షేత్రముగాని, లేదు. ఈతడు చవిచూడని సారస్వతవిశేషమును గానరాదు. ఈతడు గొప్పవిద్వాంసుడు, విజ్ఞాని, రసికుడు. ఈతడు ప్రేమసాగరుడని చెప్పవచ్చును.

ఈతని గీతములందు కనబడు గొప్పలక్షణ మీ ప్రేమతరంగములే. ఈతని కవిత్వము భావగర్భితమై రసపూరితమై హృదయరంజకముగ నుండును. ఈతడు తనసుఖదుఃఖములను గాని, మనోభావములను గాని, యెంతమాత్రము దాచడు. ఈకవి నిజముగా భావకవిసమ్రాట్టేయనుటకు సందియము లేదు.

పీఠిక. *

'ఆనందో బ్రహ్మేయటన్న పాఠిబలుకు నంతర్బుద్ధి నూహింపుమా' యని శంఖారావమున జేయువగూఢిని ప్రణ యబోధ "పాణములకన్న నెక్కుడుపాణమైన" పరివారా ఖ్యుడు పెడచెవింబెట్టి తోసిసివేయ, నాపొంతనే క్రైతలల్లు చున్న నాచెవులబడి, నిమేషమ్మున నదృష్టపూర్వశోభా భాసమాన పరిణయకవితారాజ్యమునకు నన్ను గొంపోయి, కొండొక 'మందారవనాంతరామృతసరఃపాంతేందు కాంతో పలవేదిపై' పారవశ్యావస్థను విడియించి యెటనో మాయమై పోయెను. నిద్దుర లేచునప్పుడు మాత్రము 'వత్సా! విశాల దృష్టి సర్వముం గాంచి యనుభవించి, మరువ కనుష్ఠింపుమా సమంజసబుద్ధిన్' అను పలుకులు చెవులమోగుచుండె. లేచి తత్సీమాసౌభాగ్య మెల్ల దనివితీర ననుభవించి వికసితహృద యుండనైతి. నాటగోలె నానందోపాసినై, సర్వమానంద మయముగ భావించి దైవకృప నా కుదయించిన కవితాకన్య నానందాలయసేవనే నియోగించితిని.

మాకవితాకన్య చిన్నతనమున నుండియు రాగిణి, భావనోద్దీపిత గానలోల రసజీవిని. వెన్నవలె మెత్తనౌక న్నెవల

---

* ఇది కీ. శే. అప్పారావుగారు తనగీతముల వ్రాతప్రతిలో వ్రాసి యుంచిన పఠిక.

వులు కరగి కాలువల జాలువారకమున్నె, చుక్కలలోని చందు రుకన్న నెక్కుడు బెట్టుసరియు, నవుమూపుడును, లోకాతీ తుండును నగు నాదేవదేవునిపై వెట్టిపేర్మి నించి పరిణయ సిద్ధిగాంచవి వేదన సుక్కుచు నాశల నల్లాడుచు, చింతాగా నము జేయుచున్నది. "మండువేసవి విలపించుకొండసోన దీన గానమున కన్నను తీయనైన" యాపె విరహిగీతముల కవితా పరిపాకము ననుభవరసికులే యెటింగి గ్రహింతురుగాక. "పురా ణ మిత్యేవ న సాధు సర్వం, నచాపి కావ్యం నవ మిత్యవద్యం, సంతః పరీక్ష్యాన్యతరత్ భజంతే, మూఢః పరప్రత్యయనేయ బుద్ధిః" అను మహాకవి కాళిదాసువచనముల రసహృదయు లగు పాఠకులు పాటింతురు గాక.

బసవరాజు వేంకట అప్పారావు.

విషయసూచిక.

నాకవిత్వధాటి ౧
చెవిటి మల్లయ్యపెళ్ళి ౨
జీవయాత్ర ౪
నాము ౫
క్రొత్తపరీక్ష ౫
నాజీవితనాటకము ౬
వృథాన్వేషణము ౭
శారదాభంగము ౭
హెచ్చరిక ౯
యమునా సాంత్వనము ౧౦
దగాయాత ౧౧
గోపాలకృష్ణుడు ౧౨
చంద్రగ్రహణము ౧౩
కోణంగి పద్ది ౧౪
గురువర్య ౧౫
నోరు విడబడుతున్నదయ్యా ౧౬
కైపు ౧౭
యశోధరావిలాపము ౧౯
ఊతు తపెళ్ళి ౨౨
భూదేవి ౨౦
పరిళయాగ్ని ౨౧
కయ్యాలవిందు ౨౨
డాబులు ౨౩
నీటిబుగలు ౨౪
వియోగివిలాపము ౨౫
మాయమెపోతె ౨౬
పలుకవేలనే ౨౮
తెలియనివలపు ౨౯
సౌఖ్యమేలేదా ౩౧
ఆనందమేలేదా ౩౨
ఎదికొవలెనే ౩౫
కవిజీవితము ౩౬
ఆశాభంగము ౩౮
కాలగతి ౩౯
కాంచితి! కాంచితి! ౪౦
నవజీవనము ౪౧
వీరుడు ౪౨
మరణావస్థ ౪౪
అధోగతి ౪౫
నిరాశ ౪౬
స్వయంకృతము ౪౬
మనస్సాక్షి ౪౭
నివృతయాదార్ధ్యము ౪౮
ఆశాబంధములు ౪౮
అకాలకుసుమములు ౫౦
గొంతెమకోరికలు ౫౧
కనుమూత ౫౧
నాజీవనదము ౫౨
లజ ౫౩
తెలిసీతెలియని పలుకులు ౫౪
ఇంకెన్నాళ్లు ౫౫
మానవవాంఛానిష్ఫలత్వము ౫౫
లైలామజ్నూన్ ౫౬
ఆశాకిరణము ౫౮
గగనకుసుమములు ౫౮
ఆదర్శము ౬౦
జీవనావ ౬౧
వరుసవావి ౬౩

ప్రేమపర్యాణము ౬౫
దేవదత్తము ౬౬
కవరు ౬౭
అవస్థాభేదము ౬౮
శివరాత్రి ౬౯
కుతుబ్‌మినార్ ౭౦
"నిష్ఫలేనిజన్మకొసగె" ౭౧
నాస్తికత ౭౨
తాజ్‌మహల్ ౭౩
పరిణయాంజలి ౭౪
జీవమింకదాల్పనేల ౭౫
కామిని ౭౬
నాట్యసుందరి ౭౮
ప్రేమతత్వము ౮౦
కోకిల ౮౧
చందమామ ౮౪
కోయిల ౮౬
బిచ్చగాడు ౮౮
పాటకుడు ౮౯
విరహిణి ౯౦
పోషిత ౯౧
ప్రణయగీతము ౯౨
ఊరేగింపు ౯౪
భక్తికుమారము ౯౫
చాకలోళ్ళగొప్ప ౯౬
మజా ౯౭
పెటిపిల ౯౮
హితోపదేశము ౧౦౦
గోపికా గీతలు 1 ౧౦౧
" 2 ౧౦౨
" 3 ౧౦౩
రాధికా గీతము ౧౦౪
దొంగకృష్ణుడు ౧౦౮
వటపత్రశాయి ౧౧౧
త్రోవేలేదా? ౧౧౨
క్రొత్తవింతలు ౧౧౩
మురళీకృష్ణుడు ౧౧౬
తగనా? ౧౧౮
గుర్తులు ౧౧౯
పాడుసిగ్గు ౧౨౬
రాగిణి ౧౨౮
ముసిడిపండు ౧౨౯
కాంచలేను! కొంచలేను! ౧౩౧
విహారము ౧౩౨
కోయిల ౧౩౬
ఎడబాటు ౧౩౮
నిశాలంబస్థితి ౧౩౮
చిట్టినిద్ర ౧౩౯
దాంపత్యము ౧౪౬
పలవరింతలు ౧౪౬
సముద్రము ౧౪౯
రాజూరాణి ౧౪౮
పరిణయకలహము ౧౪౯
నాగులచవితి ౧౫౯
ఏమొ! ౧౬౧
ఐక్యమౌదామె! ౧౬౨
పితృస్మృతి ౧౬౬
స్వాగతము ౧౬౮
కడుపుతీపి ౧౬౯
చలిపిడుగు ౧౬౯
దోపిడి ౧౬౮
కాస్తి ౧౬౮

నిర్వాణ సుఖము	౧౩౯
సంవత్సరాది	౧౪౧
నడమంత్రపుసిరి	౧౪౩
దీపావళి	౧౪౪
జేజేలు	౧౪౫
పాపాయిలీలలు	౧౪౬
ఉపశాంతి	౧౪౬
జీర్ణం జీర్ణం	౧౪౭
అడవిసీమ	౧౪౯
చెన్నెలరేయి	౧౪౯
ఎడబాటు	౧౫౦
నోము	౧౫౨
సింధ్రీవీధి	౧౫౩
ఇంద్రికీలాద్రి	౧౫౫
నూజివీటిపోతుగడ్డ	౧౫౭
కన్నెనోము	౧౬౧
పరిణయగానము	౧౬౨
సౌందర్యపిపాస	౧౬౨
ప్రేమతర్కము	౧౬౩
ప్రేమశక్తి	౧౬౪
చుక్కలరాక	౧౬౪
వలపులజోల	౧౬౫
పూలకిరీటము	౧౬౬
సర్వసమత్వము	౧౬౬
ప్రియ నిరీక్షణము	౧౬౭
,,	౧౬౮
,,	౧౬౮
పరిణయస్మృతి	౧౬౯
వరప్రసాది	౧౭౦
మేలిముసుగు	౧౭౦
నిరాశ	౧౭౧
.....!	౧౭౨

అప్పచెల్లెళ్లు	౧౭౩
ప్రేమరాజ్యము	౧౭౪
కామాసుర	౧౭౫
జీవితరహస్యము	౧౭౬
అదృష్టము	౧౭౬
పరిణయపారవశ్యము	౧౭౮
సమానావస్థ	౧౭౮
జీవయాత్ర	౧౮౦
భావిచింతనము	౧౮౧
ప్రేమమాయ	౧౮౧
అవతారసమాప్తి	౧౮౨
బాలకృష్ణుడు	౧౮౨
మురళీకృష్ణుడు	౧౮౩
విరహము	౧౮౪
వసంతాగమము	౧౮౫
గోపబాలులేనగుమోము	౧౮౬
తెలివిమాలి తెలియనైతి	౧౮౬
రామకథాసుధ	౧౮౭
సీతావిరహము	౧౮౭
మాగాంధి	౧౮౮
గాంధీపరిభ	౧౮౯
ఈజన్మము	౧౮౯
వేణునాదము	౧౯౩
మతుమంచు	౧౯౪
మాలమాదిగలమొఱ	౧౯౫
స్వరాజ్యలక్ష్మి పెండ్లి	౧౯౫
జాతీయపతాకము	౧౯౬
రాట్నము	౧౯౭
బాపూజీ - మాబాప్	౧౯౮
ప్రేమకారణము	౧౯౯
సహజలావణ్యము	౨౦౦

నా కవిత్వ ధాటి



నన్నెవ్వ రాపలే రీవేళా
నాధాటి కోపలే రీవేళా!
నోటపలికేదంత
పాటగా మోగేను
కోటివరహా కెత్తు
కెత్తుగా తూగేను ॥ నన్నెవ్వ ॥

గుండు తాతామంటు
కొట్టినట్టుగ నేటి
పండితులు తా రెత్తి
పరుగుచ్చుకోవాలి ॥ నన్నెవ్వ ॥

పట్టుపట్టినంతొ
వాగీశుడే వచ్చి
దాసోహమని పాట
వ్రాసి వల్లించాలి!
నన్నెవ్వ రాపలే రీవేళా
నాధాటి కోపలే రీవేళా!

చెవిటి మల్లయ్య పెళ్లి

(శ్రీశైలయాత్ర)

హృదయమా! సంధ్యమునకన్న పది పదింత
లతివిశాలవు కమ్మ! దేవాధిదేవు
డగు మహాదేవు కరుణామృతంపు వాహి
నులను నీలోన కలుపుకోవలెను కాదె!

ఇది మహాదేవు సామ్రాజ్య మిచట నీకు
నీతిబాధల భయ మించుకేని లేదు
సకల శుభములు నొదవు నిస్సంశయమ్మ్రి
శివునిపే రశుభాలకు చెంపపెట్టు!

పవను డనుకూలుడౌ దప్పి వాపికొనగ
కొండవాగులలో నీరు గ్రోలి తమిని
ఇటు నటులు జూడకే కాలు దిటముగాను
మెట్లపై నూని పై కెక్కు మృదులగాతి!

హరహరా, శంకరా, మల్లికార్జునుండ!
చేదుకో, చెవిటి మల్లయ్య చేదుకొమ్మ్రి
టంచు సుత్సాహమున పైకి నదుగుచుండి
తోడి యాతికి లదుగోనె తోయజాక్షి!

మూట నెత్తినబెట్టుకా మూడుకాళ్ళ
ముసలిదే కర్రి బుచ్చుకు మోహరించి
యెక్కుచుండగ చెప్పెడి దేమికలదు?
పదుచు దంపతులము భయంపడగ దగునె?

పూలపాన్పులు బరచిన నేలనైన
కాలు బెట్టినతోడనే కందిపోవు
నవ్యనవనీతగాత్రి నీ భవ్యమైన
భక్తియే ఊతగాగొని పైకి జనుమ!

పెళ్లి వేడుక జూచిపో బిలిచె నన్ను
చెవిటి మల్లయ్య, మూడె పైచేయి సుమ్ము
పెళ్లికూతురు భ్రమరాంబ పిలిచె నంచు
పెంకితనమేలనే ఆడపెళ్లిదాన!

ఈ మహాగహనాంతర సీమలోన
నీవు శ్రీగిరి భ్రమరాంబ, వేన మల్లి
కార్జునుడ, యాత్రికుల్ ప్రమథాదు లనుచు
సరస మాడుకొనుచు పైకి జనుద మబల!

జీవయాత్ర

ఈ మహాసముద్రిమ్మీలో నెన్ని యెన్ని
తీరముల జేరవలయునో కూర్రిరమా తు
పాను లెన్నెన్ని గడవగావలెనో బేల!
ఇల్లలకగానె పండగా యేమె చెపుమ?

నమ్మీదగ్గదికాదు సంద్రమ్మీతీరు
పడవ వోటిది తిన్నగా గడపగల్గు
నావికుడు వోయె చుక్కాని నీవె చేత
బూని నెగ్గింపు మీయాత్రి! సైన లేడె?

నాము

బతుకుబరువు మోయలేక
చితికి చివికి డస్సి వాడి
పికరువుట్టి పారిపోయి
ఒకడనె యేతోటలోనో
పాటబాడు తుండగ నా ప్రాణి దాటి యేగేనా?
ప్రాణిదాటి యేగుతుండ పాట నోట మోగేనా?

పాపఫలము నెత్తణచగ
బతుకుతెరువు వేరులేక
దాసుడనై దాంపత్యపు
తళుకు లొలక చిట్టితొ స
య్యాటలాడు తుండగ నా ఆయువు ముగిసేనా?
ఆయువుముగిసే అదునుకు ఆటలలో ఎగసేనా?

కత్తిపోట్లు తిని తిని కడు
గాయమైన వేదగుండె
బీతువోవ పరవశాన
ప్రియమారగ నాచిట్టిని
కౌగిలించుకుండగ నాకాయము సురిగేనా?
కాయము సురిగేవేళకు కౌగిలిలో కరిగేనా?

క్రాస్ పరీక్ష

ఈవు కనుబొమ లిటు చిట్లించగానె
తనువు కంపిల్లి గుండెలు తల్లడిల్లి
"వాకుధోరణి"గల న్యాయవాది నయ్యి
మొదటిమాటలోనే తెల్లమొగము వేతు

* మధురమధుయామినీపీఠ మధివసించి
చల్లచూపుల జడ్జి మా చందురుండె
నవ్వె తనపర్వ (పగ్గె) బుగ్గయినట్లు కొంచె
రిక్కలప్పిడర్లు నను జూచి పక్కుమనిరి.

నా జీవిత నాటకము

ఈ కపటనాటకాల నే నింక నాడ
లేను, తెరదించుడీ, కొరగాని నాలి
వేసముల వేసి, పొట్టకై మోసగించి
పరుల యాచించి లాలించి బతక లేను.

పుట్టినట్టి పౌరుషమైన పుటక మరిచి
పరునికృతికి వేసముగట్టు పాప మేల?
నా విధురజీవితమ్మునే నాటకమ్ము
జేసి ఆడించి జగతి రంజింపలేనొ?

---

* మధురమధుయామినీ సీమ కధిపతియగు
చల్లచూపుల రాజు మా చందురుండె
నవ్వె తనపగ్గె బుగ్గయినట్లు కొంచె
రిక్కకన్నెలు నను జూచి పక్కుమనిరి.

వృధాన్వేషణము

విశ్వమం దెంతగాలించి వెదకిచూచి
నాత్వదీయమయమ్మా కానట్టిచోటు
కానిపించుటలేదు నా కన్నులకును
వెట్టిదై లేనిదానికే వెదకినానో?

ఊహాపై యూహా లల లట్లు లుబ్బియెగసి
ఊతలూగించు నా లోలహృదయనౌక
చెలియరో! తీరమన్నది చేరగలదో?
మునిగిపోవునో ప్రళయంపు ముంపులోన!

శారదాభంగము

అమ్మరో! శారదా! యిటు లాతురమ్మా
తోడ బరువెత్తె దేకీడు మూడెనమ్మా?
నెమలివాహన మేమాయె, నెమ్మొగమ్మా
వాడి, కళదక్కి, శుష్కించి వ్రాలెనేమి?
విద్యలకు పుట్టినిల్లువై విమలకీర్తి
నెల్లుదేవివి నీ విట్లు వెట్టివోలె

నెమ్మొగమ్మెల్ల వెండ్రుకల్ ప్రమ్మ్రుకొనగ
నటునిటులు పరువెత్తెద వక్కటకట!

కనుల కాటుక చెఱగెను, కళలదేఱు
నెమ్మొగమ్మెల్ల నల్లనై నింద్యమయ్యె;
వదనము లలాటశూన్యమై పాడువడియె
నింత యేహ్యాపు రూపము నెపుడు గనమె!

దివ్యముగ వీణ మీటుచు, తేజరిల్లు
మోమునందుండి త్రిభువనమోహనముగు
విమలగానము వెడలి లోకములనెల్ల
ప్రణయరసవార్ధి ముంపగ పరమసంత
సమున ఋషులెల్ల నాట్యముల్ సల్పుచుండ
పంచవన్నియల నెమలి పైన నెక్కి
మానస సరోవరంపు విమానవీథి
స్వైర సంచార మొనరింప కోర కిట్లు
వేదవడినట్టి మోమునితో పెంపుదక్కి
వెట్టివలె పర్వులెత్తెద వేల నమ్మ?
ఎప్పటట్టులు వెల్లగా నిన్నుజూచి
కన్నులు గలందుకు ఫలంబు గాంచగలనె?

హెచ్చరిక

మం చిరోజు కాదోయి, చందమామా!
మంచిదారి కాదోయి, చందమామా!

ఇంధనము విమానాన
చందమామ! యెచటికంత
తొందరగా బొయ్యేవోయ్
ముందు కీడు తెలియదేమొ!
మంచిరోజు కాదోయి చందమామా!
మంచిదారి కాదోయి చందమామా!

కవిలా గున్నావు నీకు
కానరాదొ కిందు మీదు?
* మిత్తిలా తమస్సు నిన్ను
మింగి గుటక వేసేనోయ్
మంచిరోజు కాదోయి చందమామా!
మంచిదారి కాదోయి చందమామా!

---

* మిఠాయిలా తమసు

యమునా సాంత్వనము

ఏలా పాడే నింక యమునాకళ్యాణి, నే
లీలామానవుడు గోపాలుడు లేడాయె? ॥నేలా॥

బంగారు గనులలో
చెంగలించేవేళ
పిడుగు బోలినవార్త
వినిపించినా రయ్యో ॥ఏలా॥

చెడువార్త వినగానె
చెవులు గింగురుబోయె
ఎంత చించుకొన్న
గొంతు పెగలదాయె ॥నేలా॥

వెన్నెలకు తోడు మా
వేణుగోపాలుడు
కన్నుల పండువుగ
కనిపించకుంటేనే ॥నేలా॥

ఈనాటి యీ నేస
మే జన్మకో తిరిగి

కన్నీళ్ళు గారవకే
కడుపు చెరు వయ్యేనే
నేలా బాడే నింక యమునాకళ్యాణి, మా
లీలామానవుడు గోపాలుడు లేడాయె!

ద గా యీ త

"ఈ దుతున్నా నీదుతున్నా
నీ సముద్రములో దగాగా
ఈదుతున్నా నడ్డగోలుగ
నీదు తున్నాను!"

"ఈదుతున్నా వా దగాగా
నీది నీవే అనుభవించే
వీదకోయీ అడ్డగోలుగ
నీద బోకోయీ!"

గోపాలకృష్ణుడు

(అసావేరి రాగము)

ఏమని పాడితివో
గోపాలకృష్ణా
ఏమని పాడితివో?
భామలు పదియారువేలు
పరవశలై సొక్కి సోల ॥నేమని॥

బృందావన మా
నందమయముగా ॥నేమని॥
యమునా నదిలో
నమృతము పొంగగ ॥నేమని॥
వెన్నెల లల్లెడ
వెల్లివిరియగా ॥నేమని॥
లోకము లన్నియు
లోలాడగగా
నేమని పాడితివో
గోపాలకృష్ణా
ఏమని పాడితివో?

చందగ్రహణము

రా బోకు రాబోకురా చందమామ!
రాహు పొంచున్నాడురా తోవలోన!
ఆ లోకమ్మైనాను
అల్లాడ కున్నాది,
మబ్బుల్లపై నేదో
మాయక ప్పేసింది! ॥రాబోకు॥

తెల్లన్ని నీ కాంతి
నల్ల నయ్యేనురా!
చల్లన్ని నీ మోము
సన్నగిల్లేనురా! ॥రాబోకు॥

పరమ రాకాసిరా
పాపిష్టి రాహువు,
మిత్తిలా నిను బట్టి
మింగ బొయ్యేనురా?
రాబోకు రాబోకురా! చందమామ!
రాహు పొంచున్నాడురా తోవలోన!

కోణంగిపద్ది
పన్నెండేళ్ళ చిన్నాడే
పైట కొల్లగొన్నాడే
అడగవమ్మ అడగవమ్మ
అమ్మ యశోదమ్మా!

చీకటైన కాలేదే,
రాకపోక లాగలేదే!
లోకానికి జడవొద్దా?
పోకళ్ళకి అదు పొద్దా? ॥పన్నెండేళ్ళ॥

ఇంటి కిల్లాలినిగాదే
కంటబడితె తంటాలౌనె!
అంటే నీకు కోపమొదే
కొంటే కోణంగిపద్దే! ॥పన్నెండేళ్ళ॥

వొట్టి నలుగురిలో తల
గొట్టినట్టు లాయెనమ్మ!
ఏంతో టబ్బరాలైనా
ఇంతపనులు జేసేనా?

పన్నెండేళ్ళ చిన్నాడే,
పైట కొల్లగొన్నాడే
అడగవమ్మ అడగవమ్మ
అమ్మ యశోదమ్మా!

గురువర్య

పాడదలచిన పాటలన్నీ
నానోట
పాడించ మనసాయెనయ్యా?
గురువర్య?

నీవు నేర్పిన పాట
నీ సన్నిధినె నోట
పాడిచూపేకన్న
భాగ్య మేముందయ్య ॥పాడదలచిన॥

పాటలో దొర్లే
అపస్వరా లన్నింటి
సవిరించుకొని నీవె
సద్దుకొని పోవాలి!

పాడదలచిన పాటలన్నీ
నానోట
పాడించ మనసాయెనయ్యా?
గురువర్య!

.....?

నోరు విడబడు తున్నదయ్యా,
గొంతులో,
జీర తెగిపోతున్నదయ్యా!
మాట లిపుడిపుడేను
నోట పడుతున్నాను,
పాట లేమైనాను
పాడగలనేమోను! ॥నోరు॥

మూగనయ్యే నంచు
రాగమే రాదంచు
యేగతౌనో, యంచు
నెంతో దిగులాయెగా! ॥నోరు॥

పుట్టినందుకు ఫలము
పొందగల నేమోను
అచ్చారె! యని నీవె
మెచ్చగలవేమోను!

నోరువిడబడుతున్నదయ్యా,
గొంతులో
జీర తెగిపోతున్నదయ్యా!

కావ్యవ్యాపనము జేసి
పైపైకెక్కినానే!
దివ్యలోకాలన్ని
తిరిగొచ్చినానే!
ఎక్కరానికొండ
లెక్కనచ్చానే!
పైపైకెక్కినీకేసి
పారజూశానే! ॥కావ్య॥

కావ్యదేవత నోట
కవిత విన్నానే
చీమ లనిపించారె
భూమిలో కవులు!
కావ్యపానము జేసి
పైపైకెక్కినానే!

యశోధరా విలాపము

లేపన్నైనా లేపలేదే!
మోము
చూపన్నైనా చూపలేదే!
కోపకారణ మేమొ
యేపాప మెఱుగనే! లేపన్నైనాలేపలేదే!

హృదయ తల్పముపైన
సొద మరిచి హాయిగా
నిదురదోగే నన్ను
వదిలి పోయేవేళ లేపన్నైనాలేపలేదే!

మబ్బు కన్నెల కింత
ఊబ్బితబ్బిబ్బే లొ?
ఆకాశమున కంత
ఆనంద మెందుకో? లేపన్నైనాలేపలేదే!

మాధవీలత కింక
మంటికౌగిలి యేన?
మాపటింతల నింట
దీప మిక వెలిగేన! లేపన్నైనాలేపలేదే!

ద్వారమా! నాథు
డే దారిబడి పాయెనే?
కన్నిబాబా! నీకు
కలలైన రాలేద?
లేపలైనా లేపలేదే?
మోము
చూపనైనా చూపలేదే!

ఉత్తుత్తపెళ్ళి

పెళ్ళిపందిట్లోన పెద్దలంతాను
వేంచేసి వున్నారు పెళ్ళికొడు కేడి?
ముత్యాలముంగిట్లో ముత్తైదులంతా
కూచునుండిరి పెళ్ళికూతు రేమాయె!

బాజా భజింత్రీలు పల్లకీవాళ్ళు
కచ్చేరి సావిట్లో కాచుకున్నారు!
వీధి వీధుల ప్రజలు వేలాదివేలు
వేచియున్నారైతె పెళ్లుత్తదేనా?

భూ దే వి

అమ్మా వో భూ దేవీ!
నమ్మితివమ్మా నిన్నే! అమ్మా వో భూదేవీ!
నీరు పేరు చెపితె గుండె
నీరయిపోయే నమ్మా,
నిప్పు పేరు చెపితె ప్రాణి
గుప్పు నెగిరి పోనమ్మా! ॥అమ్మా॥
గాలిపేరు చెపితె మాకు
కాలుసేతు లాడవమ్మా,
ఆకాశమ్మంటే మా
కసలే భయ మాసమ్మా! ॥అమ్మా॥
కొండకోనలయినగాని
ఘోరారణ్యాలుగాని
మేడలైనగాని చెట్ల
నీడలే నెడారిగాని, ॥అమ్మా॥
తల్లిపక్కలోన చిన్ని
పిల్లలు బజ్జున్నలాగు
నిన్ను నమ్మి నిబ్బరముగ
నిద్దరబోయేమమ్మా!
అమ్మా వో భూ దేవీ!
నమ్మితివమ్మా నిన్నే!

ప్రళయాగ్ని

మండుకొని పోతున్న వండోయ్
లోకాలు
మంట లార్పేయంగ రండోయ్!
జ్వాల లాకసమంట
నాలుకలు జాపేను
కాలానల మిగ్గిదే
కాబోలు ప్రైవమా!
మండుకొని పోతున్న వండోయ్ లోకాలు॥

ఎన్ని సంద్రాలైతె
యీ మంట లారేను?
ఆరకుంటేను లో
కాలు భస్మాలౌను!
మండుకొనిపోతున్న వండోయ్॥

మనుజమాత్రుల కెట్టి
మంట లార్పగ నౌనె?
కరుణించి కాసింత
కనుముయ్యి ప్రళయేశ!
మండుకొని పోతున్న వండోయ్
లోకాలు
మంట లార్పేయంగ రండోయ్!

కయ్యాలవిందు

గయ్యాళి పెళ్లాన్ని
కట్టుకుంటేను
కయ్యాల కెన్నటికి
కరువు లేదండీ!

కయ్యాలతో మేడ కట్టించుతాము,
వియ్యాలవారి కది విడిది కిస్తాము!
కయ్యాలతో వంట
కాలు వండేము,
బంతులలో కవే
వడ్డించుతాము!

కయ్యాలె అల్లుడికి
కట్నమిస్తాము!

చుట్టపాతల కవే
చుట్టపెడతాము!

కావ్య మల్లే నంచు
గంతులేసేవు,
కావ్యమే జీవముగ
గడుపుతున్నా మె?

రాసిపెట్టిందంత
రసవంత మంటావు!
రసరహస్య మొక్కటి
రవ్వైన తెలుసునా? ॥కావ్య॥

చిట్టి నా చెవిలోన
జెప్పు రాగ్మోపువలపు
పలుకులో అచ్చెరువు
విలువున్నె నీకైత?
కావ్య మల్లేనంచు
గంతులేసేవు
కావ్యమే జీవముగ
గడుపుతున్నా మె?

నీటిబుగ్గలు

జీవమా! చెలి నీకై సృజింప బడెనె
అట్టిదానిని నీ వెట్లు లవల ద్రోతు?
ధనము ఘన మొకో? సౌఖ్యసాధనము ఘన మొ
చిత్తమా! నీవె యోచించి చెప్పరాదె!

చెలియయ్క జక్కదనమున చిన్నవోదు,
తెలివి గలది సద్గుణశీల, దీప మాను
నాదు గృహమున కట్టి యీ నాతి విభువ
చిత్తమా! యెట్లు యోచన జేసితీవు?

చెట్టబట్టెదుగా వేరు చెలి నెవతెనో
అల్ల యీ నాతి మంచి దౌనంచు నీకు
నమ్మిక మదేమి? బ్రతికిన న్నాళ్లు కష్ట
కూపమున మున్గి చచ్చిపోగోరుకొనెదె?

చేత సున్నట్టి ధనమును జేతులార
పారవేయునె యెంత నిర్భాగ్యుడైన?
నీటిబుగ్గల నమ్మికు నేటదుమక
కొట్టుకొనిపోవె, యీ వెరిగి కుట్టి మనమ:

వేగిరము వద్దు, చనవద్దు వెరిగినిబడి,
పేగిమ మద బూని యోచించు వెనుకముందు
చేతి ధనమును వీడకు చేతులార,
నీటిబుగలపై వల దేట దుసుక!

వియోగివిలాపము

కన్నులకు న్నిదురరాదు
ఎన్నో చింతలు వేచెడు
కన్నె నిన్ను వీడి ఒంటి
నిన్ని వెతలు బడుచుంటినె!
మెత్తపాన్పుపైన వలపు
మత్తత నిను గూడెడు నే
నుత్త కటికనేలను మే
నొత్తుకొన బరుంటి నిపుడు!
చిలుకపలుకులం బలె వీ
నులకు విందుసలిపి వలపు
గొలుపు నీదు తియ్యనైన
పలుకులు విననోచనైతి!

మది గల తమిమంటలార
వదలని బిగికౌగిట ని
న్నెద నెద గదియించెడు సం
పదకు పెట్టి పుట్టనైతి!
సొగసు గుల్కు నీదు ముద్దు
మొగము గాంచి మది వేచెడు
వగపు మరచి వలపుకలిమి
నగుటుండునె యీ జన్మకు?
కలలోనైనను కనుపడి
చెలియా, యీ దీనుని మది
యలజడి యంతయు బోవ
కలసి వలపు దీర్చలేవె?

మాయమైపోతె

మగువరో యింతలో మాయమైపోతే,
మాటాడకుండనే మాయమైపోతే,
మల్లెపూజాడలనె మాయమైనావె,
మనుగొట్టి కనులలో మాయమైపోతే?

మండు వేసవికొండ పండువెన్నెలయట్లు
భావించి నీకునై పరుగెత్తి వచ్చితినె
మగువరో ! యింతలో మాయమైపోతే ?

నోరార దాహమున కోరికల నువ్వొళ్ళ
నూరి ప్రాణము నిల్పి పారి వచ్చితినే
మగువరో ! యింతలో మాయమైపోతే ?

వడదాక నెమ్మేను పడిపోయి తరువట్లు
కడగండ్లు దీర్ప వని వడిలేచి వచ్చితినె
మగువరో ! యింతలో మాయమైపోతే ?

ఇంత మోసము జేయ నింతి నీ కేలనే
భ్రాంతి గొన్నందులకు వంతగూర్చితివే
మగువరో యింతలో మాయమైపోతే ?

పలుక వేలనే?

కలకల లాడుచు
కిలకిల నవ్వుచు
కలికీ! నాతో
పలుక వేలనే?
వలపు నీ పయిం
గలిగెను నిజముగ
పలుకకున్న నెవ
నిలుప జాలనే!
తలపులు నిను వీడి
తొలగ కున్న వే,
అలరన్ వీనులు
పలుక రాదటే?
చలువ వెన్నెలల
నలమజేసి మది
నలరిచె చంద్రుడు
చలమిం కేలనే?
చెలియరో నీ మది
వెలిగెడు వలపుం
దెలిపి ప్రాణములు
నిలుప రాదటే?

ఎంతటి చపలుండ నైతి
నెంతటి మందమతినైతిని
సుంత జ్ఞాన మున్న కలనె
ఇంతి నీమ్రేమ మఱువ ?

గీ. చేతులను నెత్తి ముద్దాడి చెలియ! నిన్ను
చంక నెత్తుకు నాడించి సంబరపడి
మూపు నుప్పుప్పుగోనెలు మోసి మురిసి
కడ కిటులు గంగ గల్పితి జ్ఞాన మెల్ల !

గీ. 'బాల! నీపతి యెవ' రన్న 'బావ' యనుచు
ముద్దులొల్కెడి మోమునై ముసిముసి నగ
వల్ల నల్లన మెఱయంగ నాత్మ వెలుగు
ప్రణయమున్ దెల్పుదువుగాదె! ప్రాణసఖియ!

గీ. పెట్టిలోబడి, మతి పోయి వెంగలినయి,
దైవికములగు ప్రేమబంధముల ద్రెంచు
పాపకర్మము దలపెట్ట పడతి! నీవు
మంచిపని గాదనుచు బుద్ధి మరుపలేదె?

గీ. ఎప్పు డింటికి వచ్చునా ఎపుడు కనుల
కరువుదీరంగ గాంతునా కాంతు నంచు

కలలన్నైతము నాకయి కలువరించు
చెలియ వీ వుండ నా సిరి చెప్పనౌ నె?

కన్నె! చపలత వోయె నింక పై
సన్నవై న న్నాదరింపవె!
విన్నపము గొని మరువగదె నా
చిన్నతనపు బనుల్.

సత్య మరయంగల్గి తిప్పుడు
సఖియరో నా భాగ్యవశమున
కుదుటవడె నెమ్మనము, నావగు
కోర్కె లీడేరున్.

కష్టసుఖముల నొక్కతీ్రై
కలుగుదానిం దృప్తిగుడుచుచు
చింత లేమియు లేక ముదమున
జెలగుదము చిరము.

బ్రీతికియున్నన్నాళ్లు నొండొరు
బాయకుండగ ప్రేమసంద్రము
నీదుచము చల్లనౌచూపుల
నీశ్వరుడు చూడన్.

సౌఖ్యమే లేదా?

సౌఖ్యమే లేదా
లోకమున
సౌఖ్యమే లేదా?
కమలలోచనల
కౌగిళులందున ॥సౌఖ్య॥

ముద్దులబిడ్డల
మురిపెపుమాటల ॥సౌఖ్య॥

తల్లిదండ్రిలను
తగ కొలుచుటలో ॥సౌఖ్య॥

బీదసాదలను
ప్రేమ జూచుటలో ॥సౌఖ్య॥

చెలులకు సాయపు
చేయిచ్చుటలో ॥సౌఖ్య॥

భగవంతుని మది
భక్తి గొలుచుటలో ॥సౌఖ్య॥

ఆనందమే లేదా?

ఆనందమే లేదా
లోకమున
నానందమే లేదా?
ప్రకృతి యందముల
పరికించుటలో ॥ఆనంద॥

ఇంపగు నీ సెల
యేటి గానమున ॥ఆనంద॥

కూ కూ యను నీ
కోయిలపాటల ॥ఆనంద॥

వీనులవిందౌ
పిట్టలబాసల ॥ఆనంద॥

పూవులు దాల్చిన
పూర్వపు శోభల ॥ఆనంద॥

చిగురుటాకుల
న్నగు వసంతమున ॥ఆనంద॥

అరుణములౌ సాం
ధ్యారాగంబుల ॥ఆనంద॥

మై మఱపించెను
మలయవాయువుల ॥ఆనంద॥

పాఱెడు మబ్బుల
పండెవు పరుగుల ॥ఆనంద॥

మొగిలు కన్నియల
ముద్దు మోమునను ॥ఆనంద॥

చక్కదనంబుల
చందమామ గన ॥ఆనంద॥

మిన్నున చుక్కల
మిన్క మిన్కలను ॥ఆనంద॥

చిలువ వెన్నెలల
సయ్యాటలలో ॥ఆనంద॥

అలరుం దేనియ
లానిపాడుటలో ॥ఆనంద॥

తీయనిపండ్లను
దిని యాడుటలో ॥ఆనంద॥

కోచురాయివెత
కేయుని పాడగ ॥ఆనంద॥

నిశీథముల గను
నిశ్శబ్దములో ॥ఆనంద॥
చోద్యపులోకము
చూపు నిదర్శిలో ॥ఆనంద॥
పులుగుల మేలొక్కలు
పులు విని లేపగ ॥ఆనంద॥
ప్రభాతవాయువ
బరవశ మొందగ ॥ఆనంద॥
దేదీప్యంబుగ
తేజరిల్ల మిను ॥ఆనంద॥
బాలభాను డం
బరమున వెల్లగ ॥ఆనంద॥
లోచనంబులకు
లోకము గన్పడ ॥ఆనంద॥
ఆదర్శము లా
కాశము నంటగ ॥ఆనంద॥
పొంగెడు నాసలు
పురికొల్పగ మది ॥ఆనంద॥

భగవంతుని కడు
భక్తి బాడగను
ఆనందమే లేదా
లోకమున
నానందమే లేదా?

ఎది కావలెనే?

ఇది సంపెగ పూ
విది మల్లెపూవు
ఎది కావలెనే?
చెలియా!
ఇది మామిడిపం
డిది జామపండు
ఎది కావలెనే?
చెలియా!
ఇది ద్రాక్షారస
మిది పూవుదేన
ఎది కావలెనే?
చెలియా!

ఇది వైదూర్యం
బిది మేలి కెంపు
ఎది కావలెనే!
చెలియా?
ఇది కృష్ణప్రేమ
మిది మిత్రోపకారము
మెది కావలెనే
చెలియా!

కవి జీవితము

కవి యని కీర్తిని
గాంచుట కన్నను
ఘన మే మున్నది
జగతిన్?

కష్ట సుఖమ్ముల
చవి జూచుటకన్న
మృష్టాన్నం బెటు
రుచిరా?

వలపుమంట మిం
గు కన్నహాలా
హలము మిం గు కొటు
గొప్పరా ?

పరిణయవేదనల
పాడుట కన్నను
పరమా మోదం
బెదిరా ?

మృత్యు వైభవము
కీర్తించుటకన్న
నిత్యానందము
కలదే ?

ఆనందలోక
మరయుట కన్నను
కాననిసౌఖ్యము
కలదా ?

సౌందర్యోపా
సనమున కన్నను
సద్వినిత మెయ్యది
చెపుమా ?

భావిశాశ్వతము
జీవించుకన్న
జీవితఫల మిం
కెదిరా?

ఆ శా భ ం గ ము

పానకమ్ములలో
పుడక నేటి కిటు
పడవేసితివో దేవా!
ముద్దు గులాబిని
ముట్టబోవగా
ముల్లు విరిగెనో దేవా!

తీయని పూవుం
దేనె లానబో
తేటి గుట్టె నో దేవా!
గగనమున పతం
గము పై బోవగ
తెగియెను దారము దేవా!

పరిణయసౌఖ్యమును
పాడుజేయు నీ
పంపక మేటికి దేవా? ॥పానక॥

కాలగతి

సద్రత్నము హారమ్మున వేరిలకె
సంద్రమ్మడుగున నణగునె యకటా?

మేలిపూవు చెలిజడలో నలరక
గాలిని విచ్చుచు తావి వీడునే?

అడవిం గాసిన వెన్నెలయట్టుల
పడతీ! నీయందము వృథయౌనే?

బూదింబోసిన పన్నీరట్టుల
పోలతీ! నీ సరసత వమ్మ్నానే?

కాంచితి! కాంచితి!

కాంచితి కాంచితి భగవంతుని నా
కన్నులార నేడు
కళ్యాణభాగ్య భాసమానయా
కాంతరూపమున కన్నుల బడియె
పడతీ! పిల్లలు కలరా నీ కని
అడిగితి నే దయతోఁ,

పాపులయ్యు పశ్చాత్తాపము బడు
పరిణయినీజనులె నాబిడ్డ లనెన్!
మెలతా! జగతిని నీ కెవ్వరైన
మిత్రులు గలరా యంటిఁ,
మిత్రి లౌదు రనె పరిపంచమందు ప
విత్రివర్తనము గలవా రెల్లఁ
అతివా! నీ ప్రాణనాథు డెవ డని
యంటి నిలువలేక,

ఆడుదానివలె హృదయము కానుక
యర్పించినతడె నా నాథు డనెఁ
కాంచితి కాంచితి భగవంతుని నా
కన్నులార నేడు

నవజీవనము

వాడిన పూవున కేటికి మరలను
పరిమళ మొసగెదు దేవా?

ఎండిపోయినట్టి బావి నూటల
నేటికి నూరించెదు దేవా?

బ్రద్దలైన సంద్రపుటల నేటికి
పైకి తిరిగి పంపెదు దేవా?

నేలను పడుచున్న గాలిపడగను
నేటి కెగురగొట్టెదు దేవా?

పారబోసుకొన్న పరిణయ పాత్రిమ
పానీయముతో నింపెదు దేవా?

ఆశలు వీడిన వానికి మరలను
ఆశలేల గూర్చెదు దేవా?

ప్రాణమ్మ్లులు చేదైన వానికిని
ప్రాణము తీయగ జేసెదు దేవా?

అంధకార గర్భ నరక వాసికి
నానంద తేజ మేటికి దేవా?

వాడిన పూవున కేటికి మరలను
పరిమళ మొసగెదు దేవా?

వీరుడు

వీరు డెవడురా
శూరు డెవడురా ?

ఘోరమైన యుద్ధభూమి
మాటుమోగిను ఫిరంగీల
బారులకును వెఱువకుండ
బోరు సైనికుండేనా ?

ఉసురుల విసికించి జగతి
మసలకుండజేయు కూర్మి
వ్యసనమ్ములతోడ బోరి
వశము గొనినవాడు కాడో ? ॥వీరు॥

శక్తి యెద్దిరా
వ్యక్తి యెద్దిరా ?

కొండ లన్ని పిండిగొట్టి
మండు మహాగ్నుల జొరబడి
దండిశ కిజూపి వెలుగు
గండరగం డగుటేనా ?

అన్నమాట నెర్గింపగ
నెన్ని కట్టడిడుమలైన
వెన్ను జూపకుండ కోరి
తొన్నధీరు డగుట కాదో? ॥శక్తి॥

రక్తి యెద్దిరా
ముక్తి యెద్దిరా?
పాడుడబ్బు సంచులతో
కూడబెట్టి యనుభవింప
జూడలేక ప్రాణమైన
వీడెడు దురవస్థ యేన?

మనసు గొన్నకన్నియకై
ధనము ప్రాణ మైన నిచ్చి
పరిణయపునిర్వాణమున్నన
తనివి గొనుటగాక నెద్ది? ॥రక్తి॥

వీరు డెవరుడా
శూరు డెవడురా?

మ ర ణా వ స్థ

అ లలు ఘోరముగ లేచెడుస్వామీ
కలగుచున్నదే మహాసముద్రము !

ఇటు గాంచ మహాప్రళయమ్మే
అటు గాంచ మహాప్రళయమ్మే
ఎటు గాంచుటయును ఈ నా కన్నుల
మటుమాయ గప్పనంతవరకెగా? ॥అలలు॥

జ్వాలలు పైపై లేచెడు దేవా
కాలానలమిదె నోరువిప్పెడిని!

ఈదిశ ఘోరదవానలమే
ఆదిశ ఘోరదవానలమే
ఏదిశ బోవుటయైన నాతనువు
బూదిగాక నున్నంతవరకెగా ॥జ్వాల॥

కూలెడు కూలెడు కొండలు స్వామీ
వ్రాలుచుండె నాతలపై మిన్నులు!

తల పైకెత్తిన నంతమ్మ్రే
తల నిటువంచిన నంతమ్మ్రే

తల నెత్తుటయును దించుటయును నే
నలిగి హతము గానంతవరకెగా ॥కూలె॥

అలలు ఘోరముగ లేచెడు స్వామీ
కలగుచున్నదే మహాసముద్రము !

అధోగతి

అమావాస్యరాత్రినాకాశమ్మునుండి
చంద్రికళతళతళా జారెను భువికి.

మలమల మాడ్చెడు మధ్యాహ్నవేళ
కన్నెరోజా విచ్చి కంపలో బడియె.

కానికాలమ్మున కన్నె చపలతను
బాల కుల్కుచు పాపపంకాన దిగియె.

అరసికులకు కనితాదానమిచ్చి
కవికోకిలము మృత్యుగహనమ్మ్రి జొచ్చె.

నిరాశ

కోరి కోరి విసమ్మ్మగొని దార్వివె దేల?
"అదియె నా పాలిటి కమృతమ్మ్మయ్యె."
పొరి పొరి విధితోడ బోరాడె దేల?
"విధియె నట్ట బోరికి పిలుచుచున్నాడు."
చెచ్చెర మృత్యువు జేరబో నేల?
"అదియె నా కష్టాల కగును నంతమ్మ్మ."

స్వయంకృతము

ఆకాశముపై చూడిక్ నిగుడ్చుచు
నడేపనిగ యోజింపకు మనసా
ఆకాశమ్మ్మున నేమి గలదు నీ
యనుభవమ్మ్మ తప్పింపగ మనసా?
చల్లని వెన్నెల నుసురును రనుచును
సంతాపముపడె దేటికె మనసా?
ఎల్లజగమ్మ్మల నీ వెన్నెలయే
చల్లడె ప్రేమపరాగము మనసా?

సురనదిమెడ నూగు పద్మపతకము
మురికి చెఱువులో వేతువె మనసా?

సరసముగ బొడుకోకిలకు కాకి
సావాస మెట్లు మేలౌను మనసా?

కమ్మతావులిడు రోజాగండను
గన్నేరుపూవు గుత్తువె మనసా?

అమృతమ్ములో విషము గలుపుకొని
అంత తప్పదాగనేలనే మనసా?

మనస్సాక్షి

పడగ ముడుచుకొను పన్నగమ్మె కడు
భయము గొల్పునో దేవా!

కడలి శాంతముగ నున్నయప్పుడే
కడుభయ మిడునో దేవా!

నిద్దుర దోగెడు సింగపుగురకయె
నీరుజేయు దేహము దేవా!

సద్దేమియు లేని నిశీథమ్మ్రొ
సంతాపము హెచ్చించును దేవా!

మృత్యువుతలపే సంతోషలతను
మోడ్తువడగ గొట్టును దేవా!
లి
సత్యదీప్తమా నీతేజమ్ముగన
సన్నగిల్లె నాయాశలు దేవా!

నివృతయాథార్థ్యము

జలబిందువులో భాస్కరుబింబము
తలతల మెఱయుం గాదే దేవా?

నిష్పారవ్యాయందున పరిభవేశ్వరు
నిటలాగ్ని యణగియుండదె దేవా?

పరికృతి ప్రేమమంతయు సంజపరియుల
వలపు కౌగిళుల లేదే దేవా?

నిశ్చలభక్తుల హృదయపీఠముల
నీ వధివసించి వెల్గవె దేవా?

ఆ శా బ ం ధ ము లు

తి రిగితి నెనో్న దేశమ్ములు బడి
దొరకునో చక్కని నెల వంచుక
రాగము లెనో్న హాయిగ బాడితి
రక్తి దేన గల్గునో యంచుక
యెక్కితి నెనో్న పర్వతమ్ములక
చుక్కల బట్టుదునో యంచుక
వేవిధమ్ములా పే్రమల సోలితి
పే్రమగుట్టు గాంతునో యంచుక
ఇచ్చితి నెందరికో హృదయపుధన
మీావిపండు పండునో యంచుక
ఎనో్నపూవుల పూజల సల్సితి
నీశ్వరుకృప గల్గునో యంచుక

అకాలకుసుమములు

ఇప్పుడె తలజూపెద వేటికి ని
న్నెవరు గాంతురో వెట్టిచందుర్రిడా,
ఎల్లెడ సూర్యుడు వెల్గుచుండ నీ
చల్లదన మ్మేరికి కావలయున్?

కమ్మతావులను నేటికి నెల్లెడ
జిమ్మ్రచుంటివే సంపగిపూవా,
ఉమ్మ్రరించు నీ వేళ నెవరు నీ
కమ్మతావు లానందించేరే?

కుంకుమ పసుపులు మోమున పూసు
కొందువేల పార్వతివలె సాధ్వీ,
సంకరయువతులు నీ దేదీప్యపు
కుంకుమ తేజము మెచ్చెదరే?

కూ కూ యని తేనె లొల్క బాడుచు
గుండెలు కరిగించెదేల పికమా,
కాకు లెల్లెడల కావు కావు మన
నీకలకంఠము వినబడునే?

గొంతెమ్మకోరికలు

కడవలతోముంచి పారబోయం
గలవె కడలినీళ్లన్నియు మాలీ?
చేతుల దేకుచు హిమాలయాగ్రిము
జేరంగలవే కుంటిముదుసలీ?

పైపై వలపులనే, ప్రియా, పరిణయ
పారావారము దాటంగలవే?
కర్మలచేతనె యీశ్వరుపూపము
గాంచంగలవే ఛాందసోత్తమా?

కనుమూత

ఘోరదైత్యాధిప కనుల కూసమ్మ్లమూసె
మృగరాజుకన్నుల మూయించె నెండ
ముద్దియ నెమోమ్లము మూసె ముసుంగు
కవిచంద్రి మోహాంధకారమ్మ్ల మూసె.

నా జీవనదము

అకటా నాజీవనదం బిడియే
మడవుల గుట్టలబడి పారుక?

ఒకచో నేనియు చల్లనినీడల
సుకమగు కొగిలి యబ్బదయ్యెగా!

ఆమట గుట్టలతోనే, పాటలు
బాడుట గుట్టలకొరకే, అకటా!

వీడెను జనసత్వములన్నియు నీ
పాడుకొండ రాళ్ళపైన దొర్లక!

ఇంతేనా? ఇంతేనా? సౌఖ్యం
బీజన్మకు నిక నింతేనా?

సుంతయైన దయ లేదా దేవా?
ఎంతకాల మిటు లోపిక బట్టెద?

అకటా నాజీవనదం బిడియే
మడవుల గుట్టలబడి పాఱున్?

మాటలైన తిన్నగరావే, నను
పాటపాడు మందు వేమి దేవా?

మేటిగాయకుడవో నీకడనే
పాటపాడు టేమిసొంపు దేవా?

పదములకూర్పే యెఱుగని నే నెటు
పాటల నల్లంగలనో దేవా?

హృదయ సుమము విచ్చకయే యెటు జి
మ్మెడు భావపరిమళము నోదేవా?

తల్లిబోవ చిన్నతనమునన వే
తల్లుల ప్రేమను బోల్చినదేవా?

పిల్లని చింతాగానము విన నీ
యుల్లము నిజముగ గోరెనె దేవా?

మాటలైన తిన్నగ రావే నను
పాట బాడుమందు వేమి దేవా?

తెలిసీ తెలియని పలుకులు

పదిమందిలోన పాటబాడుమని
బలవంతము జేయకు నాథా!

పదిమందిలోన పాటలు బాడగ
భయము సిగ్గు వేయును దేవా!

పలువుర రంజింపగ నిచ్చకాల
పాటలు రావే నోటికి దేవా

తెలిసీ తెలియని పలుకుల గూర్చిన
వలపు పాటలే వచ్చును దేవా! ॥పది॥

చనువు నీకడం జాల గల్గుటను
వినుపింతు ప్రేమ మెల్లను దేవా!

కనికరించి యొక్కడవె నా ప్రణయ
గానము వినరాలేవా?

పదిమందిలోన పాటబాడుమని
బలవంతము జేయకు నాథా!

ఇంకెన్నాళ్ళు?

(పాట: యమునా కళ్యాణి)

ఈ విధి నింకెన్నినా
ళ్ళిలను నేను కష్టపడుట? (పల్లవి)
కామ్యపదవు లందకయే
వ్యామోహమ్మున దగులుక నీవిధి॥
దారేషణచే పరగతి
దలప కంధకారమ్మున నీవిధి॥
చేజే సీకై కూర్చిన
రోజాపూదండ వాడి
మోజు సన్నగిల్లిపోయి
రోజులు చింతతోగడుపు చీవిధి॥

మానవవాంఛా నిష్ఫలత్వము

ఆకసమ్మున చుక్క లల్లుకొనుచుండె
పక్షులు వినువీధి బర్వ్యచునుండె

సాయంతనపుగాలి చల్లగా వీచె
బయటను ప్రకృతి సంపదగాంచబోదు
నాటుటమాత్రమే నావంతు సుమ్మా
ఫలము గాంచుట నీదు పనియె వృక్షమ్మా!
మన్మథక్రీడయే మనుజకృత్యమ్మా
పుత్రోద్భవం బౌట పూర్వపుణ్యంబు
కాలమ్మ్రానిదే కలుగదు సుఖము
కర్మమ్మ తొలగకే కష్టమ్మ్ర పోదు
ఆరటపడినంత యబ్బునే జయము?
రమ్మన్నవచ్చునే రాత్రి సూర్యుండు?

సైలా మజ్ఞాన్

"సైలలనోయీ ప్రియా, కన్నులార గనవె!"
యనుచు పిలచన గొంతుక నానవాలు
బట్టినట్లుగ కనులిట్టె సైకి నెత్తి
చటుకునను మూసి, మజ్ఞాను సంచలింప
కుండ జపమాలికం దిప్పుచుండ జూచి,

శైలయనురాగపవనసంచాల యీచు
గద్గదక్లాంతి నిట్లను కరుణదోప,
"గట్టులను పుట్టలను దాటి కాననముల
గడచి యేశ్లేన్ని యో యీది, కట్టకడకు
సన్నిధిం జేర ఫల మిదా కన్నులకును?

మరచితో గాఢవై రాగ్యపరవశతను
శైల మున్నుండె నీపిర్రియురా లటంచు?
లేక దోర్హాన్మనో నాము రాకచేత
భగ్నపర్ణియంపుగాధ జ్ఞాపకము వచ్చి
పాపినో నన్ను గాంచగా నోపలేవో?

విధివశత చాపలమ్మునఁ, వేరొకనిని
పెండ్లియాడితినేగాని హృదయ మెల్ల
నిండియుంటివి, నీవె నా నిశ్చలంపు
ప్రేమ, సర్వేశ్వరుండును నే మెఱుంగు?

నాథ! మన్నింపవే దయ న్నాదు పాప
చయము, నెల్లప్పు డింక నీ చరణదాసి
నౌచు జీవమ్ము గడపెద నాథ, కనవె!

ప్రాణముల మరపించెడు ప్రాణ మిచ్చి
దివ్య దివ్యామృతముకన్న దివ్యమైన

నీదు గానామృతము గోరి, నిన్ను గూడి
నిభృతనికుంజ గృహముల నెల్లకాల
మీ నవోద్యానమున విహరింపనీవె ?"

అనగ, మజ్ఞాను సూర్యునియట్లు వెలుగు
వదనమున గ్రిమ్మరి జడల నావలకు దోసి,
కన్నులను విప్పి, లైలను గాంచి, నవ్వి
"లైలవా? కల్ల; నీ వెట్లు లైల వౌదు?

విశ్వమెల్లను దానయై వెలుగు నామె
స్వచ్ఛకాంతిదా సంఛిన్నశకలి వేమొ?
అంతియేగాని లైల వీవన్న నమ్మ
నిదిగొ నా లైల నీకు జూపింతు గాంచు"

మంచు లైలాయనుచు గౌగలించి లతల
పూవులను లైలా యంచు ముద్దుగొనుచు
పక్షులను లైలా యంచు పలుకరించి
పలుదిశల లైలా యంచు పరుగు లిడుచు
బోయె మజ్ఞాను ఆనందపురము జేర.

ఆ శా ఓ ర ణ ము

శు భ్ర జ్యో త్స్న కు వ న్నె గూ ర్చు నీ
సో య గం బు గ ను వా రే లే రే?
వి భ్రాం తి గొ ల్పు నీ ది వ్య ప్ర భ
వీ క్షిం చు వా రు లే రే కాం తా?
రా ల్గ ర గిం చె డు నీ ప్రే మ రా గ
మా లిం చు వా రె లే రే యిం తీ?
కా ల ము ని ర వ ధి పృ థ్వి వి పు ల మా
జా లిం బ డి యె ద వే లే బే లా?

గ గ న కు సు మ ము లు

ఆ కాశసుమముల నంద మానంచు
పొలతి యా శాలతక బోషింతు వేలె?
శ్రీకృష్ణుపదదివ్యసీమ శోభిల్లు
పూజాసుమంబుల బూయింపరాదె?
పలురంగులను కన్న లలరించునంచు
నాశాదళమ్ముల గోసెదే లింతి?

శీత విఫలవాత ఘాతాసిహతిని
పలురంగులాకులు నిలువ వోబేల?

బంగారుచెం డ్లటు రంగారునంచు
కాంక్షాఫలమ్ముల కాసింతే యింతి?
క్రూరమృత్యువిషోరగోగ్రకీలలను
అమృతఫలమును విషమ్మయి పోవునేమొ!

ఆదర్శము

ఆకసమున చిఱుమబ్బుల చాటున
నడగి దాగుమూత లాడె దేలే?

నీకళ్యాణాకృతి శోభ తెలియ
నిలచి తాండవము సేయవె మూర్తీ

చినుకుచినుకులుగ తేనెతుంపురుల
జిలుకుచు చవు లూరించెద వేలే?

ఘనధారాపాతముగ నమృత మా
కాశవాహినీ వర్షింపగదే!

కూనురాగముల దీయు నన్నిటు
కొనిపోయెదవే వింతసీమలకు ?

మానిని, యిచ్చట నొక్కింత నిలిచి
మదిలోనిమాట జెప్పిపోగదే ?

జీవనావ

ఎన్నిసంపర్కముల నెన్నినదంబుల
నీ జీవనావ గడపితి నోరా

కన్నులకు నెత్తు రెగదట్టెడు నది
జ్ఞాపకమ్మునకు వచ్చెడునేనిఁ !

ఘోరమౌ తుపానుమధ్యమున బడి
కొట్టుకొనుచు జీవితాశ వీడుచు

కారుణ్యరాశియౌ పరమేశ్వరు
కరుణ నెట్లో బ్రీతికి బైటబడితిఁ.

సుడిగుండంబుల జిక్కుక బిఱబిఱ
సురసుర దిరుగుచు మునుగుచు దేలుచు

నడియాసగ నెంచి బ్రితుకు కెల్లను
గడచి యెట్టులో తప్పి బ్రిదికేర్తి.

నిర్జనంబులౌ ద్వీపాంతరముల
నెక్కెట్లో చేరి యచ్చటను తి
ర్య్యగ్జంతువులను బోలి జ్ఞాన మను
నది యేమాత్రము లేక తిరిగిర్తి.

మలమాంసమే మృష్టాన్నమ్మటు
మెక్కుచు క్రూరజలంబుల ద్రావుచు

కాలవశుడ నై క్రూరభోగినుల
కౌగిళ్ళుల జొక్కి విషరుచి గంటిర్త.

పడిపడి యిడుముల బడరానిపాట్లు
బడి కలగి తలగి యలజడి బెగ్గిలి

కడ కాపరమేశ్వరు నవ్యాజపు
కరుణచేతనే బ్రితికివచ్చితిర్త

సాయంకాల మ్మరుణవదనుడై
సముద్రిగర్భము జొచ్చెడు సూర్యుని

వేయాఱువిధముల దీనుడనై
వేడికొంటిని నన్నిలు జేర్పుమంచు.

ఉప్పారావు మెమోరియల్ కమిటీ

ఓసవరాజు ఉప్పారావు గోత్రములు

ఏలూరు

ఆంధ్ర గ్రంథాలయ మందిరము

1934.

167.ఐ

ఓసవరాజు ఆప్పారావు గేలరీలు

ఆప్పారావు మెమోరియల్ కమిటీ

కెజువాడ, ఆంధ్ర గ్రంథాలయ మద్రాసులు

S సంది ముద్రితం. 1934

కడకు కంటి నా తపఃఫలమ్మ్నగ
కరుణాహాసోదంచితమూర్తిని

కడచి బడసి చింతనామృతమ్మ్నను
కన్నీళ్ళ తీపి నాత్మను దనిపితి

నెన్నిసంధ్రాముల నెన్నినదంబుల
నీ జీవనావ గడపితి నౌరా!

కన్నులకు నెత్తు రెగదన్నెడు నది
జ్ఞాపకమ్మ్నకు వచ్చెడి నేనిక్!

వరుసవావి (కల)

సకియ నేను గూడి సరస
సల్లాపము లాడుకొంచు
వాకిట నిలుచునియుండగ
వచ్చె నొక్క బేరగాడు.

సంతసముకు లమ్మ్నవాని
చెంత జేరి సంతసమున

వింతలెల్ల గాంచుచుండు
నంతలోన నప్పుడటకు ॥సకియ॥

చిన్ననాటి చెలిమితోడి
చెలులు వచ్చి మమ్మ్మ గాంచి
వింతసంతసమ్మ్మ జెలగ
"నింతి, యెవ్వ రీత?" డనిరి.

ముద్దుమోము నెల్లెడ ముసి
ముసినగవులు మొలక లెత్త
"నరరూపము దాల్చి దిగిన
నారాయణమూ ర్తి" యనియె ॥సకియ॥

"నరరూపము దాల్చి దిగిన
నారాయణమూ ర్తిగాని
అక్కరో, మీ యిద్దరికిని
యెక్కడిదే చుట్టరికము?"

వదనము వికసించి చెలుగ
బదులుమాట జెప్పకుండ
హృదయమునకు గట్టిగ న
న్నదుముకొనుచు నవ్వె చెలియ ॥సకియ॥

ప్రేమ ప్రయాణము

దీపముచుట్టును మిడుతవోలె నే
తిరుగుచుంటి నోదేవా.

ఏ పగిదిని నా పాపము బాపెదో
నీయదె భారము దేవా!

త్యాగము బాముతో సయ్యాటలనే
సల్పుచుంటి నోదేవా

కాచుటకును నీవుదక్క నెవ్వరు
కల రిక దికోదేవా!

నీటిబుగ్గపై మహాసముద్రము
నీదుచుంటి నోదేవా

నీట ముంచినను తేలవేసినను
నీదే భారము దేవా!

చెలియతోడ నిశి ప్రేమపర్యాణము
జేయనుంటి నోదేవా

వలపుదీపికలతో మా బాటల
వెలుగజేయు మోదేవా!

దేవదత్తము

చిలుకలు కొఱికిన పండొక్కటి నా
చేతుల బడె నో దేవా,
తెలియకు నెట్లు తీయనిదో విషమో
తినకుండగ నో దేవా?
తోరివ బోవుచుండ దండవీడిన
పూ వొకటి దొరికె నో దేవా
తావి కమ్మనిదో తలనొప్పిడునో
యేవిధి తెలియును దేవా?
తొక్కలు తెగినట్టి పిట్ట యొక్కటి
అక్కున [1]గొంటిని దేవా
ఎక్కరణిని [2]పెంచి బాగుజేసెదో
[3]సికే వగలితి దేవా!

---

1 బడెనో 2 పెరిగి పెద్దదానో 3 ఎవ్వరికెఱుకో దేవా!

కవరు

కవరు వచ్చిందంటె
గంపంత ఆశతో
కాలు విరిగేటట్లు
గప్పామని గెంతాను.

కాని ఆకవరులో
కంసాలి వ్రాసినా
కంగాళిఫు త్తరం
కళ్ళ జూచేసరికి
పొంగిపోయినమనసు
కుంగిపోగా అట్టె
కుర్చీలో సిగ్గేసి
కూలబడి నవ్వాను.

అవస్థాభేదము

లేమావిగుళ్ళ
మెక్కెడు పికమా
లేకితిండి నీ
కేలనే?

పూవుల జాడల
బోయెడు హరిణీ
ముండ్లడొంక బో
నేటికే?

సురనదిజలముల
తూగెడుహంసీ
ముగికి చెఱువు జొ
దేలనే?

ఇంగిత మెరిగిన
మనవా నీ కీ
యెంగిలి యోజన
యెటిదే?

శివరాత్రి

పరమశివా యని నోట నిండుగా
పల్క వేమిరా యీ వేళయినా?
కరుణామయ డతడే కష్టమ్ములఁ
గట్టెక్కించును రా, ఓపాపీ!
పావనగంగాస్నానము జేసుక
పారదోలరా పాపము లన్నియు
నీ విధినైనను పెరిగియున్న నీ
యిహజన్మపాప మేగెడునేమో!
కొండకోనలో నలదె శివుఁడు
జుండు పార్వతిని మది నిలుపుమురా
దండికాంతు లిడు నామెదీపికలు
తలగదోలురా నీ పాపతమము!
కరముల తాళాల్ కాళ్ళను గజ్జెలు
కలిగినాట్యము న్నటింపుమురా
పరవశముగ శివతాండవ మాడుచు
దురితదూరమౌ నిద్దుర గనరా!
పరమశివా యని నోటనిండుగా
పల్క వేమిరా యీ వేళయినా?

* కుతుబ్ మినార్

ఇది మొగల్ దివాణమా?
పరిఢవిలసమహోన్నతానమా?
ఇది విజయస్తంభమా?
చలవిద్యుచ్చండపరిచూడదంభమా?
ఇవి జీర్ణసమాధులా?
పరిమథగణ నివాసవీథులా!
ఇది యవన వికాసమా?
నటేశ తాండవవిలాసమా!

---

* ఈ గీతాభావము సముద్రగంభీరము. 11 వ నవంబరు తేదీని ప్రపంచములో అన్ని దేశాలలోనూ యుద్ధములో చచ్చినవారినీ జయించినవారినీ కూడా స్మరించటానికి సభలు చేస్తారు. ఈ రోజున (11-11-32) ఢిల్లీరాజధానిలో ఆంగ్లేయులు విజయకోలాహలం చేస్తున్నారు, ఆబాలగోపాలం రోజంతా. నాగుండె పీక్కు—నిపోయింది. వేదన తగటానికె కుతుబ్ మినారుకు పోతిని. అచ్చటి చిత్రము చూచి వ్రాసిం దీపాట. ఢిల్లీ సామ్రాజ్యమెవరిది? ఇప్పుడు విజయకోలాహలం చేస్తున్న ఆంగ్లేయులదా? కుతుబుమినార్ విజయ సంభము గట్టించిన ముసల్మానులదా? పాండవులకు అశోక పృథ్వీరాజాదులకు వారసులైన ఆర్యులదా? ఒకప్రక్క కుతుబుమినారు, ప్రక్కన అశోక సంభము, ఒకప్రక్క— ముసల్మాను మసీదు, ఖిల్లా, ఇంకొకప్రక్క ఆర్యదేవాలయము దుర్గమూ! పాడై రూపుమాసి పోతూవున్న ఈ ఉభయ దృశ్యాలపైనా పరదేశవాసులైన ఆంగ్లేయుల పరిపాలనా!! భావకవి సమ్రాట్టులైన నాదికాదా యీఢిల్లీ!

* ..... ?

నిష్ఫలేని జన్మ లొసగె నిష్ఫసిద్ధి కనకదుర్గ
పాపినైన నాకు పరమపదము జూపె శ్రీరాముడు.
లోకము నను మోసగించె నాకము న న్నీసడించె
ఏకర్మము జేసినాను ఇంత బాధ యేల కలిగె!
ఆంధ్రిమాత నన్ను కాస్త ఆదరించి యున్న యెడల
ఇంతదూరదేశానికి యేల వలస రావలయును?
ఢిల్లీనగరమ్ము కన్నతల్లిలాగ కౌగిలించి
ఉల్లములో చింత దీర్చి ఊపిరి పోసింది నోట
కానివేళ చేరదీసి కడుపునిండ తిండిబెట్టి
కనికరించె నీఢిల్లీకన్న ఆప్తు లెవరు నాకు?

* 19-11-32.

వెన్నెలరాత్రిళ్ళు నేగించలేక
చుక్కల సొబగుల్లు చూడగాలేక,
తలవాల్చి నాస్థితి దలచి కుంగేను,
కుళ్లి కుళ్లి లోన కుమిలి పోయేను!

రాజులలో కవిరాజునా నేను
పాడుగుహలో నేడు పారాడనాయె,
కోకిలలందును పుంస్కోకిలము నేను
గొంతునొక్కుకు మూల కూరుచోనాయె!

అమృతహస్తా, చిల్కు మమృతబిందొకటి
గొంతెండిపోయిన కోయిలనోట!
కొయ్యబారినమేన కోరిక లీన
రిక్క పెట్టవె కాస్త చక్కిలిగింత!

తాజ్ మహల్

మా మిడిచెట్టును అల్లుకొన్నది
మాధవీ లతొకటీ
యేమా రెండిటి ప్రేమసంపదా
యింతింతన లేమూ !

చూడలేక పాపిష్టి తుపానూ
ఊడబీకె లతనూ,

మోడయిపోయీ మామిడిచెట్టూ
మొగము వేలవేసీ,

ముచ్చటైన ఆకులు కాయలనే
వెచ్చని కన్నీళ్లోడ్చి,

పచ్చనాకులా బొమ్మరింటిలో
పండొక్కటి రాల్చీ,

మామిడిచెట్టూ మాధవిలతతో
మాయలో గలసింది

కామితమిచ్చే మామిడిపండూ
కవులకు మిగిలింది !

ప్ర ణ యా ం జ లి

ఇంతయప్పుడె యితరమ్మ్ల నెఱుగనట్టి
విమలమతి నిన్ను ప్రేమించి విఫలమొంది
మరణమునకయి చూచుచు మ్రిగ్గుచున్న
స్నేహితుని ప్రణయాంజలిం జేకొనుమిదె!

మెఱుపుదీగె మొగిలుతోడ మేలమాడు
నట్లు చిరునవ్వుల న్ననున్న నలరజేసి
ప్రాణములకన్న నీవె నా ప్రాణ మనుచు
మురియుచుండగ నన్నింత మోసగింతె?

ఆసకముదాక బొంగెడు నాస లెన్నో
వనిత! నీచెంత సఫలమ్మ్ల బడయ నెంచి
మురియుచుండగ నన్నింత మోసగించ
న్యాయమాసమె చెలియ అన్యాయముగడె!

పోనిలే, అంతదయ నీకు బుట్టకున్న
కర్మమని యెంచి గడపెద కాల మెట్లో,
ఎంచియో యెంచకో ప్రేమ నించినాను,
బ్రతికినను చచ్చినను నాకు ప్రాణ మీవె!

జీవమింకదాల్చనేల?

చెవి కింపుగ బారుచునో
సెలయేటా యేమందువె?
"చెలియ నిన్ను మోసగించ
జీవ మేల దాల్తు"వనెదె?

చెలియ మోసగించె, నిజమె
జీవ మింక దాల్చనేల?
కోర్కలన్ని వమ్ములయ్యె
కొనుము ప్రాణముల వేగమె!

వెనుకనుంచి కూకూ యని
పికమ, నన్ను బిలుతు వేల?
"చెలియ నిన్ను వలచె రమ్మ
వలదు విడువ ప్రాణ"మనెదె?

పికమ నీదు మాటల విని
వెట్టి నౌదు ననుకొంటివె?
ఊవిద నన్ను వలచుభాగ్య
మున్న నింత యేల మునుగు?

పికమ! నా దురంతము చెలి
వీను లలర జెప్పగదవె,
కరుణమిగిలి యున్ననన్ను
మరువకు మని వేడగదవె !

కామిని

(కల)

మల్లికలారా, యేటికి మీ
యుల్లాసము నా కెటుగంజెపుడీ,
ఉల్లమ యేటికి నిట్టులు దడ దడ
నూరక కొట్టుకొనంగ.

అది యేమో నా కనులకు గన్పడు
నతివ యొకో లేకచ్చరయో ?
పస దిలకించగ నీ చెలి యప్సర
భామలనుం దలదన్నెన్.

వనితసొగసు నా హృదయరాజ్యమును
వశము గొనియె బలవంతముగా, నీ

సతిప్రేమ గాంచుకంటెను మేలా
సౌఖ్యము కలదే జగతిక ?

ఇంతీ ! నీ వేలోకమునదానవో
యెరుగ నొకించుక యైననుగానీ,
నిన్ను గన్న నిముసమందె నా మది
నీయందే తగిలెక.

పున్నమచందురు సాక్షిగనిపు డో
పొలతీ నను చేపట్టంగదవే,
నిన్నే వలచితి నిజము నమ్మ్మో
కన్నెరొ నామాటల్.

మిన్నున చుక్కలు మినుకుమినుకు మని
మివులక కులుకుచు చోద్యము జూచెదు
కనుమా, పూదావుల గొని చల్లని
గాలి వీచు మదియలరక.

చందమామ యీ పిల్లమబ్బు జోలు
చందము నూఱక చూచెద వేలే?
అందకత్తెరో అటు జూడకుమీ
ఆలకించు నా పలుకుల్.

తెలియనిబాసల నడ్డు జెప్పెదవు
నిలువం గలదే ప్రాణము చెలియా?

మాటలతో జాగేల చేసెదే
మంచిది ముద్దొక టీవే.
ఆహాహా! యీ ముద్దు తీపి కల
యమృతమైనను సరియౌనే,
సకియా, యిన్నాళ్లకు నాజన్మము
సార్థక మయ్యెంగాదె!
అది యేమే, ఒక ముద్దుతోడనే
అంత మొందెనే మననెయ్యము చెలి?
దయమాలి యెచటి కొంటిగ ననువిడి
దాటి పోయినావే?

చందమామ యీ నల్లమబ్బుజారు
సందున నెచటికి మాయమైతివే?
సుందరి, నిమిసము మెఱపు మెఱసి కను
లందు దుమ్మ్రొనిడి పోతే!
అని యేమే నాజనకురూపు గొని
యడలించె దొడలు నీరై పోవగ
ముదిత వింత దుష్టచరిత వెవతెవె?
మోహినివా? అల కామినివా?

నాట్యసుందరి

ఆడవె, ఆడవె
అన్నెలమిన్నా
ఆడవె లేనడు
మల్లలనాడక
ఆడెడు నీనడుమందము గాంచిన
నల్లాడవె ప్రేమను లోకంబుల్ ? ॥ఆడవె॥

పాడవె, పాడవె
భామామణిరో,
పాటలాధరము
బాగులు గుల్కగ
వలపు జిల్కు నీ పాటల విన్నన్
పరవశ గాదే ప్రకృతి యెల్లక ? ॥పాడవె॥

చూడవె, చూడవె,
సుందరవదనా !
సోగకన్నులక
సోలగ ప్రేమము
సొంపు గుల్కు నిక జూచినంతనే
చుక్కలు సైతము సోలవె ప్రేమక ? ॥చూడవె॥

ప్రేమతత్వము

ఎద మెత్త నౌటకై
సొదగుందరా అంత
మది గల యహమ్మంత
వదలిపోవునురా ॥ఎద॥

వల పెఱుంగక బ్రితికి
కులికి మురిసేకన్న
వలచి విఫలమ్మొంది
విలపింప మేలురా ॥ఎద॥

చెలివలపు లేని సీ
కలిమి కాల్పనె వినుము
వలపు దీగెనె జీవ
ఫలము కాయునురా ॥ఎద॥

ప్రేమకన్నను యెక్కు-
వేముందిరా యెల్ల
కామ్య పదవులకన్న
ప్రేమె యెక్కువరా ॥ఎద॥

పేర్మించు సుఖముకై
పేర్మించు ముక్తికై
పేర్మించు పేర్మకై
యేమింక వలయురా ॥ఎద॥

కోకిల

ఈ మావిపై నుండి
ఈవు కూ కూ యంచు
నామావి పైనుండి
ఆపె కూ కూ యంచు
నేమి బాసల జేతురే,
కోకిలా,
యేమి బాసల జేతురే!

పరికృతిజన్యంబులై
పరమరవ్యంబులౌ
భావముల నొండొరుల

పర్ణియ మొలెక్కడు నట్లు
పల్కరించుచు నుంటి కే,
కోకిలా,
పల్కరించుచు నుంటి కే?
మనుజుల కగమ్యమై
మహితశక్తిం గల్గి
పరమామృతము లొల్కు
పర్ణియవాక్కుల మీరు
భాస లాడుచు నుంటి కే,
కోకిలా,
భాసలాడుచు నుంటి కే?
పరులు విన్నను మీదు
పరువు పోవు నటంచు
పాడు లోకము జూచి
భయమె లేకను వలపు
పలుకు లాడగ జెల్లునే,
కోకిలా,
పలుకు లాడగ జెల్లునే?
పరమ ప్రేమస్వరూ
పంబులై లోకాల

పావనంబుల జేయు
పరిణయకవులా మీకు
పదు లనేవా రుందురే,
కోకిలా,
పదు లనేవా రుందురే?

చెలియయును నీవలెనె
చివురుటాకుల మెక్కి
చెవులపండువు గాగ
చిలుకంగ గానమ్ము
చింత నీ కేమున్న దే,
కోకిలా,
చింత నీ కేమున్న దే?

చెంత గూర్చుని మోము
చెలువు గుల్కగ వలపు
దెలుపుచుం బలుకంగ
చెలి చెంత లేని నా
చింత లెన్నడు తీరునే,
కోకిలా,
చింత లెన్నడు తీరునే?

పాడవే, కోకిలా,
పాడవే, యింపుగా
ప్రాణములో హాయిచే
పరవశ మొందగా
పాట పాడవె తీయగా
కోకిలా,
పాట పాడవె తీయగా

చందమామ

తెల్లమబ్బుగుట్టము నెక్కి తేజరిల్లి
స్వారిజేయుచు బోవు నో చందమామ!
యేల నీ కంతగర్వము? ఎల్లకాల
మొక్కతీరుగ సంపద లుండునోయి?

పండువెన్నెల జగ మెల్ల బర్వజేసి
అందరిమనంబులఁ గొని హాయి ముంచి,
ఎల్లలోకాలకును రాజు నేనె యంచు
కుల్కుచుందువుగా వెట్టిగొల్లవోలె.

కష్టసుఖ మెఱుగని నసికందుబిడ్డ
చందమున గంతు లేసెదు చందమామ!
కాలపరిపాకమున నీకు గల్గబోవు
గతి దలంపుమ నిశ్చలమతిని సుంత!

అంధకార మలీమసం బౌచు జగతి
పరిళయకాలమహాబ్ధి నిర్మగ్నయట్ల
చూడ దుర్భేద్య మౌనప్పు డేడ బోవు
నీదు రాచఱికంబు వెన్నెలయు చంద్ర!

కష్టభాగ్యుడనౌ నన్ను గాంచి మంద
హాసమున పరిహసించెద వౌర, చెలియ
చెంత లేదనియేన? నీ వింత యొడలు
మరిచి న న్నిట్లు మతిమాలి పరిహసింతు?

పలవ! పోపొమ్ము నీతోడ వాదు లేల?
చలువతిన్నియ్యపై ముద్దుచెలియమోము
మోహపారవశ్యంబున ముద్దు గొంచు
బుద్ధి జెప్పింతు పొమ్ము నీపొగ రడంగ.

కోయిల

కూయనుచు దీనముగ గూయు కోకిలమ్మా!
చింత నీ కేలనే? యెంతో సంతసమున
సరసపల్లవభాగ్యవసంతమందు
గున్నమావులపై నెక్కి కోర్కి దీర
లేజివుళ్లను మెక్కుచు, లేతమనసు
గల పులుగ వౌట రాగంబు నిలుపలేక
హాయిచే సోల లోకంబు కూ యటంచు
కూయుదువు గాదె నెమ్మది కోర్చు లూర!
పరమసంతోషయుత గానపారవశ్య
కలన నొడ లెఱుంగకను జగంబు మరచి
విస్ఫుటంబుగ బాడు నీ విమలగీతి
నేడిటుల నింత దీనమౌనేమి చెపుమ?

వెట్టిలోకంపు గోలను వెక్కిరింప
మావి కడగొమ్మ గూర్చుని మధురఫణితి
మనసు కరుగంగ 'నేల నో మనుజులార
పోరు?' లని ప్రేమతత్వంబు బోధసేతె?
వెన్నెలల చందు డెల్లెడ విరియజల్లి
వలపుకలిమిని మో మెల్ల చెలువుగుల్క

మోహమున మొగిలుకన్నియ మోము ముద్దు
గొనెడుచందము గాంచుమా కోకిలమ్మ!

అందరును సంతసమ్మున నలరువేళ
తాళవృక్షంపుటాకుల దాగి యేల
కో యనుచు విలపించెదు కోకిలంబ!
చెలియ నెడబాసినావె వెన్నెలలవేళ?

ఇల గల వియోగులందున నేనె కష్ట
భాగ్యుడ నటంచు లోలోన వగచుచుండ,
జత కుదిరినావె నావలె వెతల గుంద
దుర్దశల వింతస్నేహితుల్ దొరుకుదురుగ!

చెలియ నెడబాసి నెమ్మది చింత గుందు
నేను పాల్గొనగల జుమీ నీదువెతల
కష్టముల చవిజూచినగాని పరుల
వెతల గాంచి కన్నీళ్ళను విడువగలమె?

మధురఫణితి కూ కూ యని మనసు కరుగ
సాదల జెప్పుచు చింతల సోలజేయ
గలవు నీ దీనమృదుగానకలన నదియె
నేరకుండిన వగతుమే నీదుగతికి?

అకట! నీ గానమహిమ నా కబ్బెనేని
మాటలం జెప్పగా రాక మదిని పొంగి
పొరలెడు వియోగదుఃఖంపుతరగ లేచి
జగతి చింతల ముంపగా జాలదొక్కో?

బిచ్చగాడు

స్త్రీవ గాన్పింపకున్నదో దేవ! కనులు
మసక గ్రమ్మెడు, నెమ్మది మాంద్యతమము
గప్పుచున్నది, యింకెంత కాల మిట్టు
లంధకారము లోకమ్ము నావరించు?

దించినట్టి మో మెత్తక, దేహి యంచు
చేతులం జోలె గట్టుక, జీర్ణవస్త్ర
ములను దాలిచి ప్రణయభాగ్యాలను బిచ్చ
మడుగ నొకరైన నొకపట్టె డిడరు దేవ!

జగతి ధర్మము శూన్యమై చచ్చెనొక్కో!
లేక నాకర్మఫల మొకో, ఈ కరణిని
ఆకలి దహింప కరుణ నమ్మా యటన్న
పలుకువారలు లేక చావంగనుంట?

అన్నియాసలు వ్యర్థమ్మ్ర లయ్యె తండ్రి!
నీవుదక్క నా కింక దిక్కెవరు లేరు,
నీదయాపారమ్యరూపము నింక మరుగు
పరుపబోకుము భక్తుని కరుణ గనుము.

పాటకుడు

వీణె చేజారి పడిపోవు, వేళ్లిట్లు శ్రుతుల
నింపుగా మీటి రాగ మొప్పింపకుండె,
గొంతు బొంగురు వోయెడు, నెంత చించు
కొంచు బాడిన నీవు గాన్పించవేమి?
హాయిలో మున్ని మాయమై పోయినావో?
పరవశత జెంది భక్తుని మరచినావో?
దేవ, నా కింక నెపుడు నీదివ్యదర్శ
నమ్మ్ర నిచ్చెదు? నాపాట కంత మెపుడు?

విరహిణి

దీపకళికలు విన్నగై తెల్లబారె
పాన్పుపై నిడ్డపూవులు వాడిపోయె
పిట్ట లన్నియు తమ గూళ్లు వీడి పరచు
స్వామి, నీదాసికడ కింక వచ్చుటేమి?
కనులు మూతలువడి నిద్ర గమ్మ్నచుండె
బడలికంజేసి అవశత నొడలు తూలు
పరవశగ జూచి నాసిగ్గు తెరను జీల్చి
చోరువలె పట్టుపడకుండ పారిపోవు
నప్పుడైనను దయ యుంచి యంతరంగ
మందు నాప్రేమ మన్నించి, మరచిపోక
లేపి, నీముద్దుమోమును జూపి వేగ
నామనోలోలతను బాపు నాథ! దేవ!

ప్రార్థన

ఎవరు సంతోషింప నీ యలంకారంబు ?
ఎవరు గని మెచ్చుకొన నీ సొమ్ము లెల్ల ?
పరివిమలాత్మక ! దేవ ! పాణేశ ! నీవుగా ॥కెవరు॥

నిదుర బట్టక నేల నీమనోహరరూప
మెద నిల్పి నా జీవితేశ్వరుడ వీవె యని
పడిలముగ నిన్ను నే బట్టుకొని కౌగి లిడి
మది పొంగి కను విప్ప మాయమైపోతి విం ॥కెవరు॥

బాలసూర్యునికాంతి గేలి సేయగజాలు
ఫాలమున తేజస్సు పరిభవిల్లుచుండగా
లీల లొప్పెడుమూర్తి దాల్చి నా దగుమనో
లోలత్వము బాప జాలిగొని రావైతి

వెవరు సంతోషింప నీయలంకారంబు ?
ఎవరు గని మెచ్చుకొన నీసొమ్ము లెల్ల ?
పరివిమలాత్మక ! దేవ ! పాణేశ ! నీవుగా
కెవరు సంతోషింప నీయలంకారంబు ?

ప్ర ణ య గీ త ము

జ్ఞల జల మని పాఱు సెలయేటిచెంత
నిభృతనికుంజంపు నిశ్శబ్దమందు
పాలఱా పానుపుపై బవ్వళించి,
పూవులదావికి పొంగుచు మదిని,
పిట్టల పాటల వీనుల వించు,
పండువెన్నెల మేను పరవశ మొంది,
పతి కౌగిలింపగ భయపడి తగ్గి
సొక్కి సోలెడు నిండుచూలాలివోలె
చక్కనిచందురుసరసకు బోక
నొంటరిగా బోవు నొక మొగిలుకన్నె
మో మద్దమందు నాముద్దులచెలియ
వన్నెల చిన్నెల వదనమ్మ్ము గాంచి
వలపు ముచ్చట లేవొ తలపున రాగ
హృదయమ్మ్మునం దెల్ల వింతరాగమ్మ్ము
పరమాత్మశక్తి నా ప్రబలి లోగొనగ,
చెంత నిలచుచు మిన్ను జీల్చుకుపోవు
నడవి మల్లియచెట్టుకడ కేగి, మేలి

పూ వొండు గొని దాని బూరగా జేసి,
ప్రణయవాయువులతో బాగ పూరించి,
రాగబలమున ప్రేళ్ళ వేగ నాడంగ
నాపాణసఖి నెమ్మనమ్మున నిల్పి
వలపుసంపదలె శాశ్వత మనినమ్మి
వాయించినా నొక్క పరిణయగీతమ్ము
విరహిణీజనమర్మ మెరిగిన మలయ
పవనుండు నే బాడు పరిణయగీతంబు
నుద్యానవనసీమ నొంటరిగాను,
చల్లని వెన్నెల యెల్లెడ గాయ,
నెత్తమ్మిపూవుల మెత్తనిపాన్పు
పయి మేను జేరిచి, పరవశ మొంది
కలలోన కాంతుని కౌగిలి జొక్కి,
కరగు నా ముద్దులకన్నె వీనులను
చల్లని నా పాట మెల్లగా నూదు,
పరిణయకవయిత్రి నా బాలయే యెఱుగు
నా భావగీతికి నన్వయం బెల్ల
ప్రేమకోకిల నాదు లేమయే మెచ్చు
నవ్యమాధుర్యమా నా గానరసము.

ఊ రే గి ం పు

(దాసుమరణమును గూర్చినది)

ఊరేగు *మన్మథా ఊరేగవోయ్
పెండ్లికొడుకూలాగు పల్లకీలో యెక్కి ॥ఊరేగు॥

వాసంతికాదేవి వన్నె తరి గున్నాది
కీర్తికాంతల్లదిగో కీగన్న గీటేని ॥ఊరేగు॥

కిన్నరులు ఖేచరులు కింపురుషు లంతాను
బాజాను వాయిస్తు పల్లకితో వచ్చేరు ॥ఊరేగు॥

వేదాంతివీ నీకు లేదూ రేపటిచింత
నేడే శుభలగ్నమ్మ్ము వేడుక చూడొచ్చినాము

ఊరేగు మన్మథా ఊరేగవోయ్
పెళ్ళికొడుకూలాగు పల్లకీలో యెక్కి॥

* (చిత్తరంజను డన్నను మన్మథు డన్నను ఇంచుమిం చొకటే)

భ్రమ మార్గము

వొద్దే యీ వేదాంతమూ
వొద్దూ వొద్దంటే వినవే॥ వొద్దే॥
ఉన్నదేమో వున్నేవున్నది
లేనిదేమో లేనేలేదు
ఉన్నదీ పొమ్మన్నా పోదూ
లేనిదీ రమ్మన్నా రాదూ॥ వొద్దే॥

చూడదగినా క్షేత్రాలున్నవి
ఆడదగినా తీర్థాలున్నవి
పాడదగినా పాటాలున్నవి
వేడదగినా దేవుళ్లున్నా॥ రొద్దే॥

జీవితము శాశ్వతము కాదూ
భావరాజ్యము కంతూలేదూ
యేవిధానా తుదనెగ్గేమో
దేవుడూ నిరొగ్గ్రహమాటంటా
వొద్దే యీ వేదాంతమూ
వొద్దూ వొద్దంటే వినవె!

"చాకలోళ్ళగూపు"

ఎల్లా గెకూ-వా, ఇం
కెల్లా గెకూ-వా?

సదువూకున్నా బ్యామ్మర్లంతా
సాకలవోళ్ళా రాముడికంటె?
ఎల్లా గెకూ-వా?

పండాగనకా పబ్బామనకా
వండనిబువ్వా వడకనిబట్టా
సక్కడనాలా సాకలపుల్లీ
కెక్కడమడితే అక్కడ దొరుకు
డ్డెల్లా గెకూ-వా?

పిల్లాపెళ్ళీ చేసినాడూ
పెద్దాకాపూ డబ్బూ లిత్తే
కల్లూనీలూ తాగీనన్ని
కొల్లాగానూ దొరుకూతాయీ
ఎల్లా గెకూ-వా?

చలవామడతా మొలకూ గటీ
జలతార్రుమాల్ తలకూ జుట్టీ

యీ దులయెంబడి వూరేగింపుతో
ఇలాయి లట్టే రాముడికంటే
ఎల్లా గెకూ్కవా ?

జగతీలోపల కులాల్లోకి
సాకలవోళ్లా కులమే గొప్పా,
సాకలవోళ్లా కులానికల్లా
సకు్కనిపుల్లీ రాముడె గొప్పా
ఎల్లా గెకూ్కవా, ఇం
కెల్లా గెకూ్కవా ?

మ జా !

ఎల్లొద్దామా పుల్లీ ఎల్లొద్దామా
కల్లుదుకానాని కెల్లొద్దామా పుల్లీ॥

కల్లూ తాగీనోళ్లు
కైలాస మెల్తారంట
సారా తాగీనోళ్లు
సర్గ మెల్తారంట ! ॥ఎల్లొద్దామా॥

కడుపూ సందరమైతె
కాలవ సారాయైతె
పడుతూ లేత్తూ తాగి
బాగా కైపెక్కాలి
ఎల్లొద్దామా పుల్లీ ఎల్లొద్దామా
కల్లుదుకానాని కెల్లొద్దామా !

మెట్టి పిల్ల

గుత్తొంకాయ్ కూరోయ్ బావా!
కోరి వండినానోయ్ బావా!
కూరలోపలా నా వలపంతా
కూరిపెట్టినానోయ్ బావా!
కోరికతో తినవోయ్ బావా

తియ్యని పాయస మోయ్ బావా
తీరుగ వండానోయ్ బావా
పాయసమ్మ్లలో నా ప్రేమనియేటి
పాలుబోసినానోయ్ బావా!
బాగని మెచ్చాలోయ్ బావా!

కమ్మని పూరీలోయ్ బావా
కర కర వేచానోయ్ బావా
కర కర వేగిన పూరీలతో నా
కాంక్ష వేపినానోయ్ బావా!
కనికరించి తినవోయ్ బావా!

వెన్నెల యిదుగోనోయ్ బావా
కన్నుల కింపౌనోయ్ బావా
వెన్నెలలో నా కన్నెవలపనే
వెన్న గలిపినానోయ్ బావా!
వేగముగా రావోయ్ బావా!

పువ్వుల సెజ్జిదిగో మల్లే
పువ్వులు బరిచిందోయ్ బావా!
పువ్వులలో నా యవ్వనమంతా
పొదిపిపెట్టినానోయ్ బావా!
పదవోయ్ పవళింతాం బావా!

* హిత్రోపదేశము

చాటొద్దా నీకు మాటొద్దా?
చిన్నదానవు నీకు సిగ్గొద్దా?
ఆసీమ యీసీమ
అంద రందాలు
దిద్దంగ బ్లేరి
అద్దమౌతావా? ॥చాటొద్దా॥

ముందు మన పాపణ్ణి
కింద దిగనీక
ఎత్తుకొని నలుగురూ
వొత్తిపారెయరా ॥చాటొద్దా॥

చిట్టి నువు దేవతై
చేసేటి దేమే?
రచ్చకె క్కొట్టినే
రద్దిపడతావా?
చాటొద్దా నీకు మాటొద్దా?
చిన్నదానవు నీకు సిగ్గొద్దా?

---

* With apologies to Mr. Nanduri Subba Rao.

---

ooo

గోపికా గీతలు

1

నీపై మోహము నో కృష్ణా
నిలుపగ లేనోయా కృష్ణా!

ముద్దుమోము గాంచక కృష్ణా
మోహ మాపలేరా కృష్ణా!

చిన్నదాన నీకై కృష్ణా
చింతల జిక్కితిరా కృష్ణా!

నీసిగలో దొకటీ కృష్ణా
నెమలికన్ను నీరా కృష్ణా!

నిన్ను జూడకుండ కృష్ణా
నిమిస మాగలేరా కృష్ణా!

పతి గలదాననురా కృష్ణా
పదెపదె తిప్పకురా కృష్ణా!

బతిమాలుదు నోయా కృష్ణా
బాధపెట్ట కోయా కృష్ణా!

అబలను ప్రాణము లో కృష్ణా
అర్పించితి నీకో కృష్ణా!

బ్రోతికింపను చంపక కృష్ణా
భారము నీదేరా కృష్ణా!
నీపై మోహము నో కృష్ణా
నిలుపగలే నోయీ కృష్ణా!

గోపికాగీతలు

2

చిలిపి చేష్టలు జేయ[1]
చెట్టునకు గట్టిరా[2]
చిన్ని నాముద్దు కృష్ణా
నిన్నే
చిన్ని నాముద్దుకృష్ణా
శ్రీకృష్ణ నిను నన్ను
జేర్చి[3] చెట్టున గట్ట
చిలిపి చేష్టల జేతురా
యెన్నో
చిలిపిచేష్టల జేతురా!

1. జేసె 2. చెట్టుకూ గట్టార 3. చెట్టుకు గడితె

1 చిలిపిచేష్టల జేయ
2 చెట్టునకు గట్టిరా
చిన్ని నాముద్దు కృష్ణా
నినో
చిన్ని నాముద్దుకృష్ణా!

గోపికా గీతలు

3

త్రలుపు తీయునంతలోనె
తత్తర మది యేల నోయి?
తలుపు దీతు వీలు జూచి
తాళుము కృష్ణా!
కొంతసేపు
తాళుము కృష్ణా!

పతి నిద్దుర వోవలేదు
మతి సందియ మొందె నేమొ,

---

1. చిలిపిచేష్టలుజేసె 2. చెట్టుకూ గట్టార.

పతికే కునుకు పట్టగ లో
పలకు వత్తుగాని తాళు
తాళుము కృష్ణా
కాస్తసేపు
తాళుము కృష్ణా !

నుదుట బొట్టు దిద్దలేదు
చెదరియున్న ముంగురులను
కుదురుజేయలేదు యేల
పదె పదె పిలచెదవురా
తాళుము కృష్ణా
కాస్తసేపు
తాళుము కృష్ణా

ఏల నంత తత్తరమ్మున
ఏల నంత భయము, సామి !
నిస్సుగాక వేరొక్కని
నెట్లు వలవగలను కృష్ణ !
తాళుము కృష్ణా
కాస్తసేపు
తాళుము కృష్ణా !

రాధికా గీతము

నా మోహపు తున్క
నా నోములఫలమ్మ్ల
నా నాథు డేల రాడే?
అయ్యయో
నను వీడిపోయినాడే!

నా జీవితేశుండు
నాదు వలపులతేడు
నా కృష్ణు డేల రాడే?
అయ్యయో
నను మరచిపోయినాడే!

చిన్నతనమునసనుండి
తన్నె ప్రేమించినా
కన్నె ప్రేమము మరచెనే
అయ్యయో
నన్ను మరచీపోయెనే!

చిరునవ్వు మోముతో
చెలువొందు నా సామి

శ్రీకృష్ణ డేలరాడే
అయ్యయో
చింతలను ముంచినాడే !

నిండుచందురు బోలు
నెమ్మోము గలవాడు
నా సామి తావచ్చునే?
చెలియరో!
నాకోర్కె లీడేర్చునే?

నెమలి పించములతో
కొమ రొప్పుమూళి గల
సుందరాంగుడు వచ్చునే?
చెలియరో
అందమును జూపించునే?

పాలు దీయుచునుండ
పైనబడి బలిమిమై
పాల నన్నియు దార్చునే
ఈకున్న
పసిబాలువలె పోరునే.

పని జేసిచేసిసొలసి
కునికినంతనె చేరి

కనులు రెండును మూయునే
యెవరంచు
నను పరవశం జేయునే.

వనములో తా నుంట
తన రాధకుం దెల్ప
వేణుగానము సేయునే
హాయిగా
ప్రాణ ముప్పొంగించునే!

నను జేరి పొదరింట్లో
తనువు పులకలు జెంద
రాధ కౌగిట దేల్చునే
నా సామి
రాధచింతల జీల్చునే!

సోగ కన్నుల ప్రేమ
రాగ మొలుకంగ నీ
లోకమును మరపించునే
నామనో
లోలత్వముం బాపునే!

ఆనందమయమైన
యీ ప్రేమరాజ్యమ్ము

రాధ రాణిగ నేలునే
చెలియరో!
రాధపున్నెము పండునే!

డోంగకృష్ణుడు

(రాధికాగీతము)

నల్లవాడే
గొల్లవాడే
చెలియ
కల్లగాదే వాని
వల్లో జిక్కితినే నల్ల॥

వచ్చినాడే
తోట
జొచ్చినాడే
సకియ
చొచ్చి నాడా మనసు
ముచ్చిలించాడే నల్ల॥

అగినాడే
పొదల
దాగినాడే
మనసు
రాగబంధము వేసి
లాగుకొన్నాడే నల్ల॥

చూచినాడే
మోము
దాచినాడే
నాదు
దాచుకొన్నావలపు
దోచుకొన్నాడే నల్ల॥

చేరినాడే
చెంత
చీరినాడే
చేర
కోరి చేరా బోవ
పారిపోయాడే నల్ల॥

పాడినాడే
చనుచు

ఆడినాడే

మదిని

చేడె ! ఆతనిపాట

వీడకున్నాడే !

ఊదినాడే

మురళి

చేదినాడే

వలపు

నాదుమది తన రూపు

పాదుకొలిపాడే

నల్ల॥

చూడలేనే

మమత

వీడలేనే

వాని

జోడుకూడని ఉసురు

వీడిపోనీవే

నల్ల॥

వటపత్రశాయి

ఒంటిగా నయ్యాల లూగితివా
నా ముద్దుకృష్ణా
జంటగా నను బిల్వదగదోయీ?

కంటికంతా జలమయంబై
మింటివరకును నేకరాశై
జంట దొరుకని మహాప్రళయపు
టింటిలో వటపత్రడోలిక
నొంటిగా నయ్యాల లూగితివా
నా ముద్దుకృష్ణా
జంటగా నను బిల్వదగదోయీ?

జగము లన్నియు కాలయోనిని
మొగము లెఱుగక నిద్రబోవగ
నగుమొగము గల ముద్దుబాలుడ
వగుచు జోలల బాడుకొంచూ
నొంటిగా నయ్యాల లూగితివా
నా ముద్దుకృష్ణా
జంటగా నను బిల్వదగదోయీ?

తోడేవే లేదా ?

రావాలంటే తోడేవే లేదా
దేవదేవుడో నానాథునకు ?

తారలు జూపెడు దారు లెరుగడే
భూరమణుండో నా పాణేశుడు ?

పూవులజాడల బడి రాలేడే
భువనమోహనుడు నా రాజేందుడు ?

రాగిణి వీణయపురవళిని వినడే
రాగలోలుడో నా లోకేశుడు ?

ప్రేమద్వారము బెట్లు సడిల్చి
నామనోహరుడు రాజాలడటే

రావాలంటే తోడేవే లేదా
దేవదేవుడో నానాథునకు ?

కొత్తవింతలు

"ఈ తమ్మలపుముద్ది లేడవే చెలియ?"
నిదిలో ప్రియుడు నన ముద్దాడె నేమొ.
"ఈ మేనిగంధంబు యేడదే చెలియ?"
భువనమోహనమూర్తి పూసినాడేమొ.
"మగువ! నేడీ కంఠమాధుర్య మేమె?"
నా మోహనుడు నింపెనేమొ ప్రేమముతో.
"కాంత! నీ కీ దివ్యకాంతి యెక్కడిదే?"
నా దేవదేవుండు నన మెచ్చెనేమొ.

మురళీకృష్ణుడు

హృదయములు రెండు ప్రేమచే నేకమైన
లీల శ్రుతిలోన వేణువు లీనమయ్యె
విశ్వ మెల్లను నిండిన ప్రేమరాగ
మట్లు నీరాగ మెల్లర నావహించె.

ఒక్కపరి కోకిల మ్మాటు లొక్కసారి
గరుడ గంధర్వ కిన్నరీ గానఫణితి
బాలపవనుడు పూల నయ్యాల లూపు
నట్లు నీపాట మము నూపె, నౌర, కృష్ణ!

పవనుకౌగిలి జొచ్చిన పల్లవమ్ము
లట్టులను నాలిచింతల నన్ని మరచి
భవ దమృత వేణుగానాతి పారవశ్య
మున నచేతను లటు లైతిమోయి కృష్ణ!

తగ నా?

దాసిగా నుంటకైన
తగనా పాణేశ, దేవ? దాసిగా॥

పాదమ్ములు నొచ్చినంత
పట్టుటకైనను దగనా? దాసిగా॥

తలపై నీపాదధూళి
దాల్చుటకైనను దగనా? దాసిగా॥

వదనమ్మ్మును గాంచి భక్తి
పరిణమిల్లుటకుం దగనా? దాసిగా॥

నిన్ను జూచి మదిని ప్రేమ
నిలుపుటకైనను దగనా? దాసిగా॥

నా నాథుడ వీవె యనుచు
నమ్మ్మటకైనను దగనా? దాసిగా॥

ఒరు లెవ్వరు జూడకుండ
నొక్కముద్దుగొన దగనా దాసిగా॥

పరవశమున నీప్రేమము
పాడుటకైనను దగనా
దాసిగా నుంటకైన
తగనా ప్రాణేశ, దేవ?

గుర్తులు

"అతడే నా నాథుడంచు
అతివ! యే ప్లెటింగితివే?"

"ఎందరిలో నున్నను తా
నీమోమే గాంచుచుండు

సుందరాంగు లెంద రున్న
చూడ డించు కేని వారి
నతడే నీ నాథు డంచు
నతివ! నే నెటుంగితినే!"

"అంతమాత్ర నెట్లు లందు
వతడే నా నాథుడంచు?"

"చెలియ! నిన్న నీవు ముద్దు
చేతులతో" గూర్చినట్టి
కలువపూలదండ యతని
కంఠసీమ నలర గంటి
నతడే నీ నాథు డంచు
నతివ! తెలియ జాలనట్లు?

పాటు సిగ్గు

దేవ! నాకనులముందు
తేజరిల్లు మెప్పటట్లు దేవ! నా॥
పరిణయపూర్ణహృదయుడ వై
భాసమాన దేహుడవై

భావవీథి నన్ను గోరి
వచ్చిన నిను గాంచనైతి దేవ! నా॥
వెల్లివిరియు తేజముతో
వెల్లమబ్బు నంచు వీడి
మెల్లన దిగివచ్చు నిన్ను
మేల్కొనియుం జూడనైతి దేవ! నా॥
వలపున నాయిల్లు జేరి
తలుపు మెల్ల తట్టు నీదు
పిలుపు వినియు, ని న్నెఱిగియు
వలపు నిలుపజాలనైతి దేవ! నా॥
పాడుసిగ్గు వీడదాయె
ప్రాణేశా! దేవా! నీ
చూడచక్కనైన మోము
చూడలేక వెఱగువడితి దేవ! నా॥
జీవితంపుమేలి ఫలము
చేత జిక్కి జారిపోయె
మండిపోవెడారిలోన
నెండమావి యట్ల దోచె దేవ! నా॥
ఆ సమిత దినేశంబె
అంధకార బంధురమా

మిన్నుపై హఠాత్తుగాను
మెఱుపు మెఱసినట్లలయ్యె దేవ! నా॥

వలపునిండి వచ్చిన నీ
వాంఛ దీర్ప నైతి నంచు
మెలవేసుకపోవు హృదయ
మెట్లు బ్రితుకుదాన నింక
పరిణయపూర్ణహృదయుడవై
భానమాన దేహుడవై
దేవ! నాకనులయెదుట
తేజరిల్లు మెప్పటట్లు.

రాగిణి

చూడ జూడ నీరూపము
సుందరమై యొప్పుదేవ!
సొక్కిసొక్కి నీవలపున
సోలి పరవశత గందును!
వినగవినగ నీనామము
వీనులవిం దౌను నాథ!

చనగ చనగ నీ జాడల
సౌఖ్యము మునుముందె తోచు
తలప తలప నీ లీలలు
తనువు పులకరించు స్వామి!
వలచి వలచి దేవ నిన్నె
వంత లెల్ల మరచిపోతి!

ము సి డి ప ం డు

మరకత మాణిక్య మనుచు
మనసుపడితి గాదె మనమ?
కైవసమయినంతనె యది
గాజుపూస యయ్యె నొక్కొ?
బంగరుగని యంచు నెంతో
బ్రిమసి బ్రిమసి మురిసి తీవు
చిత్త మెల్ల సురిగిపోవ
నిత్తడిగా మారె నొక్కొ?

అమృతఫల మ్మించు నెంతో
యాసవడితి గాదె మనమ!
నోట నిడినయంత కాల
కూటవిష మ్మయ్యె నొక్కొ?

పూలహార మనుచు నెంతో
పొంగి మెడను దాల్చినావు
కంఠసీమ జేరినంత
కాలసర్ప మయ్యె నొక్కొ?

ప్రణయరత్న మనుచు మేను
పరవసమై గంతులిడితి
కౌగిలింప రాక మానె
గబ్బిలముగ మారె నొక్కొ?

మరకతమాణిక్య మనుచు
మనసుపడితిగాదె మనమ!

కాంచలేను ! కాంచలేను !

కాంచలేను, కాంచలేను
కనులు మూతవడెడు స్వామి !
మించుదీగయట్లు మిగుల మెఱయుచుండె నీదుమూర్తి
క్రించుదనము నొందిన నే గాంచలేను నీ తేజము ॥కాంచ॥

ఆనలేను, ఆనలేను
అధరామృతమును నాథా !
ప్రాణదాన మిచ్చి తాపబాధల పోగొట్టునీదు
పరిణయామృత మాన లేని భాగ్యహీనురాల దేవ ! ॥ఆన॥

నిలువలేను, నిలువలేను
నిన్ను కౌగిలింపలేను
ప్రేమపవిత్రిమ్మగు నీహృదయమ్మ్మును దాకినంత
పాపమునిండిన నాయెద వ్రయ్యలౌనుగాదె నాథ! ॥నిలువ॥

పలుకలేను, పలుకలేను
భయము సిగ్గు వొడమునాథ !
వల పెల్లను నాయందే నిలిపినట్టి దేవ నిన్ను
ద్రోహము జేసిన నాదగు దోస మెల్ల బయలుపడదె ?పలుక॥

కాంచలేను, కాంచలేను
కనులు మూతవడెడు స్వామి !

కొండకోనల నదుల వనముల
నెండచొరని నికుంజగృహముల
పండువౌ నెమ్మదికి నీతో
పడతి! తిఱుగాడక.

మండజేసెడు మండువేసవి
యెండసైతము నీవు నాదగు
దండ నుండగ సుకము నిచ్చును
పండువెన్నెలటుల్.

పండుఫలములు పూవుదేనెలు
నిండు నమృతము రుచులతోడను
నిండువలపున బ్రికృతిసుందరి
తాండవము సల్పుక.

గండుకోయిల పాట విని కం
ఠుండు పేరిమోత్సాహ రభసత
తాండవింపగ పొంగి నాయెద
తప్పటులు జరచుక.

కోయిల

ఓ కోయిలా కోయిలా
కూయబోకే!
గుండెలూ బద్దలూ
చేయబోకే! కోయిలా॥

తీయనీ రాగాలు
తీయబోకే!
తీపితో నామనసు
కోయబోకే! కోయిలా॥

చిట్టినీ జ్ఞాపకం
చేయబోకే!
చింతతో ప్రాణాలు
తీయబోకే! కోయిలా॥

ఎడబాటు

ఎన్ని తపసులు జేసి
ఈ జన్మ మెత్తితినో
చిన్ని నారాణి! నీ
చెట్టబట్టితిని!
తపసు గర్వాన యే
తప్పు జేశానో, నా
చిట్టి! యీ యెడబాటు
శిక్ష తగిలింది!

నిరాలంబస్థితి

నట్ట నడి సంద్రాన
నావలో వున్నాను
నడినీటిలో ముంచుతావా?
నాసామి!
నావ వొడ్డట్టించుతావా? నట్టనడి॥

చీమలూ దూరనీ
చిట్టడవి లోపలా
చిక్కుకున్నానోయి దేవా!
మేడెన
ది క్కొకటి చూపించుతా'వా? చీమలూ॥

ఆది అంతూ లేని
ఆకాశమధ్యాన
అల్లాడుతున్నాను దేవా!
దయ వుంచి
చల్లగా యిల్లు జేర్చేవా! ఆదిఅంతూ॥

చిట్టి నిద్ర

నే మేలుకొనియుండ లేమ నిద్రించు
నావకడుపులోని నావికుబోలి
రాజుపాలన క్రింద రాజ్యమున్నవోలె
తల్లిపక్కలోని పిల్లలా గొదిగి.

* దాంపత్యము

పురుషము నాథా యన, నా
దరము ప్రియా యనగ, నింక దాసా యనగా
వరము కాదేని పశువా
పురుషుం డానాతి పలుపు(రజ్జు) బోల్పంగదగున్.

పండితులు మెచ్చి ముదమందు పరమ నాప్తి
యోగవిజ్ఞాన మెంచను యోగ్య మంచు
బాగుగా శిక్షనొందినవారికేని
ఆత్మవిషయాల నపేక్ష్యమెన్న కాదె.

పలవరింతలు

చల్లగాలి చిట్టియొడిలోన తల వుంచీ
ఆకసమ్మున బాటుమబ్బులను గాంచీ
గలగలని కదలేటి ఆకులను జూచీ
అన్నమూ నీళ్ళెందు కనుచు అడిగేను!

---

* కాళిదాసునుండి.

చిట్టి నా చెక్కిళ్లు చేతితో నిమిరి
తియ్యగా ప్రేమమ్ము దెల్పేటివేళా
చిరునవ్వు నవ్వేటి చందమ్ర్ణి గాంచీ
స్వర్గ మింకేటి కని పలువరించేను!

సముద్రము

ఎంత లోతుంటుందో
యీ సముద్రము, చిట్టి!
అంతు లేనేలేద
నంటారు కాదా?

ఈ సముద్రము దరిని
నీ అగాధపు హృదయ
మది యేమో, చిట్టి, నా
కట్టె తలపొచ్చింది
బ్రహ్మాండమైన నీ
ప్రణయాబ్ధిలో బడే
పిలకాలవను నా
ప్రేమ లెక్కి జమా! ఎంత॥

రా జా రా ణి

రాజులలో రాజు నేను
రాణులలో రాణి వీవు
రాకుమారు డెపుడు కల్గునే
నాచిట్టి మనకు?
లోక మెపుడు సంతసించునే?

కవులకు కవిరాజును నా
కావ్యజగద్ధాత్రి వీవు
కావ్యకన్య యెపుడు కల్గునే
నాచిట్టి మనకు?
దివ్యపదవి యెపుడు కల్గునే?

నాపాలిటి లక్ష్మి వీవు
నీపాలిటి విష్ణువు నే
నవమన్మథు డెపుడు కల్గునే
నాచిట్టి మనకు?
భవమోచన మెపుడు కల్గునే?

ప్రణయకలహము

రొంయి రొయ్యని పాడు తుమ్మెదా
నీవు
కయ్యాలు వద్దనీ తుమ్మెదా

ఆలిమొగులసందు కయ్యం తుమ్మెదా
నున్న
సద్దంమీద పెసరగింజ తుమ్మెదా

వెయ్యి తేనెబొట్లు బోస్తా తుమ్మెదా
చిట్టి
కయ్యాలు మానిపిస్తె తుమ్మెదా.

నాగులచవితి

నీ పుట్టదరికి నా పాప లొచ్చేరు
పాప పుణ్యమ్ములల వాసనే లేని

బ్రిహ్మస్వహూపులా పసికూన లోయి
కోపించి బుస్సలు కొట్టబోకోయి!
నాగులచవితికీ నాగేంద్ర! నీకు
పొట్టనిండా పాలు పోసేము తండ్రి!

చీకటిలోన నీ శిరసు తొక్కేము
కసిదీర మమ్మల్ని కాటేయబోకు
కోవపుట్టలోని కోడెనాగన్న!
పగలు సాధించి మా ప్రాణాలు దీకు
నాగులచవితికి నాగేంద్ర! నీకు
పొట్టనిండా పాలు పోసేము తండ్రి!

అర్ధరాత్రివేళ అపరాత్రివేళ
పాపమే యెఱుగని పసులు తిరిగేని
ధరణికి జీవనాధార మైనట్టి
వాటిని రోషాన కాటేయ బోకు!
నాగులచవితికి నాగేంద్ర! నీకు
పొట్టనిండా పాలు పోసేము తండ్రి!

అటు కొండ యిటు కొండ ఆ రెంటినడుమ
నాగులకొండలో నాట్య మాడేటి

దివ్యసుందరనాగ! దేహి యన్నాము
కనిపెట్టి మమ్మేపుడు కాపాడవోయి!
నాగులచవితికీ నాగేంద్ర! నీకు
పొట్టనిండా పాలు పోసేము తండ్రి!
పగ లనక రే యనక పనిపాటలందు
మునిగి తేలేటి నా మోహాలబరిన్
కంచెలు కంపలూ గడచేటివేళ
కంపచాటున వుండి కొంప దీకోయి!
నాగులచవితికీ నాగేంద్ర! నీకు
పొట్టనిండా పాలు పోసేము తండ్రి!

ఏమో

ఈ యగాధ నిధాన నెట్టయెదట
వెలుగు కన్పించెనని అదే కులకబోకు
కొంపవిదయ్యాలో? యెవరైన నరులయొక్క
కరములం దుండు దీపాలకాంతు లేమొ?

ఈ యఖండసముద్రాన నేరి కోరి
సంచులకు నిండ దెస్తిని సంప దంచు

మురవగా బోకు కిందుమీ దెరగకుండ
నత్తగుల్లలో? మంచి రత్నాలో యేమొ?

ఈకికారణ్యమధ్యాన నిచట నచట
దిరిగి యేవేవో వేళ్లేవో తీగలిన్ని
మోపులకు దెచ్చినా నని మోజుపడకు
చచ్చుతీగెలో? జీవనౌషధులో యేమొ?

ఈ మహాతిరణాలలో నీడనాడ
నెఱుక లేని మనుష్యులపరిచయమ్ము
లబ్బెగా. యంచు నుబ్బి తబ్బిబ్బు లవకు
శత్రులిలో? ప్రాణ మిచ్చేటి మిత్రి లేమొ?

ఐక్యమూ దా మొ?

ఆమబ్బు యీ మబ్బు
ఆకాశ మధ్యాన
అద్దుకున్నట్లు మన
మైక్య మూ దా మొ?

ఆ తీగె యీ తీగె
అడివి పొదరింటిలో
అల్లుకున్నట్లు మన
మైక్య మాదామె?
ఆ వాగు యీ వాగు
అడ్డాలకోనలో
యేకమైనట్లు మన
మైక్య మాదామె?
ఆ మాట యీ మాట
అర్థాంతరములోన
వాక్యమైనట్లు మన
మైక్య మాదామె?

పితృస్మృతి

తల్లియును దండ్రియును గూడ తానె యాచు
ప్రాణములకన్న నెక్కుడు ప్రాణముగను
ననున్ గాచి పెంచిన నాదు కన్నతండ్రి
యాత్మకు నొసంగు శాంతి నాత్మైక్యనాథ!

స్వాగతము

(మా మంగళపల్లిద జన్మకథ)

అమ్మా! ఓ లోకమాత
కొమ్మా నా స్వాగతమ్ము॥ అమ్మా॥

ఎల్ల జగమ్ములేలెడు
తల్లి మా యింట చిట్టి
పిల్లవుగా జన్మింపగ
నుల్లమునన్ గోరి వచ్చి
తమ్మా ఓ లోకమాత!
కొమ్మా నా స్వాగతమ్ము.

సకల చరాచర పరిషం
చము లెల్ల జరించి వచ్చి
తల్లి! దయను నేటికి నా
యిల్లు పావనమ్ము జేసి
తమ్మా! ఓ లోకమాత!
కొమ్మా నా స్వాగతమ్ము.

నా తపమ్ము ఫలియించెను
నా జన్మము ధన్య మయ్యె

నో తల్లీ! నేటికి నీ
వుదయ మాట నా యింటను
నమ్మా! ఓ లోకమాత!
కొమ్మా నా స్వాగతమ్మా.

క డు పు తీ పి

ఆకసమ్మా చిల్లి పడ్డ
యట్లు వర్ష మేకధార
కుండపోత బోసి కొట్టి
కుమ్మరించి దిమ్మరించె

కూరిమి నీకాళరాత్రి
ఘోరమైన రుద్రిభూమి
దల్లీ! నా మంగళపై
దా! తడియుచు వడకుచుంచె!

పరిణయసామ్రాజ్యపట్ట
భద్రుడవై నిదాగ్రిళుల

పరమ కృపా పూర్ణదృష్టి
బాలించెడు పరమేశా !
రుద్రిభూమి నేకాకిగ
నిద్రించెడు మమ్మ్ గన్న
మంగళపాదను నిదాల్రి
భంగ మొదవకుండ గాచి
కరుణామృతధారల నాఁ
కలిదప్పుల బాధ దీర్చి
చల్లనైన జోల పాడి
మెల్ల మెల్ల జోకొట్టును !
ఈ సాయము జేయుము నీ
ఋణము దీర్చికొందుమయ్య
ఈ జన్మను గాకున్నను
నింకొక జన్మమునన్నైన !!

చలిపిడుగు

పరిశయాంతాభీలనభో
దశన ఫెళ ఫెళారవముల
జలిపిడుగా! గర్జింపకు
నిలిచి నాదు మనవి వినుము

బంగారపుబొమ్మ నాదు
మంగళపరిదమ్మ యొంటి
రుదరిభూమి గటికనేల
నిదరించెడు నొడలు మరచి.

చూపబోకు మచట నీపరి
తాప మెల్ల పిడుగా? నా
కన్నతల్లి యడిలి లేచి
కకటిల్లి యేడ్వగలదు!

కడుపుమంట గనలి పొక్కు
కన్నతండరి నైననాదు
పలువరింతమాటలకును
నలుక బూన కయ్య మదిని!

పర్వతాంతరాభీలనభో
దళన ఫెళఫెళా రవములు
జలిపిడుగా! గర్జింపకు
నిలిచి నాదుమనవి వినుము!

దోపిడి

కత్తి బెట్టి పొడిచినావోయ్ దేవా!
గాయ మింకా మానలేదోయ్ దేవా!
నిలువూన యిల్లు దోచేశావ్ దేవా!
వెలలేనిమణిని కాజేశావ్ దేవా!
అమృతపాత్రము దొంగిలించావ్ దేవా!
అందులో విషము తాగించావ్ దేవా!

శాస్తి

ఏనాడు నాటితినో
యీావలపుమాను?
చిట్టి! లతలా నన్ను
చుట్టుకున్నావు!

వెనకజన్మలో యేమి
పెట్టి పుట్టితి మో ?
బంగారుపండంటి
పసిబాల కలిగె !

పెట్టి యెవరిని యేమి
తిట్టుకున్నా మో ?
ఇచ్చిన్న దైవమూ
మర్చిపోడాయె !

నిర్వాణసుఖము

నా మంగళపర్చిదా ! నా చిన్నితల్లి !
మరువలేదే నిన్ను మాకన్నతల్లి !
ఉదయాన సూర్యు డీ పదనకాంతులలో
బంగారు నీమేనిచాయలే గందు !

మల మలా మాడ్పేటి మధ్యాహ్న వేళా
గల గలా గలమని క్రింద రాలేటి

పండుటాకులు పాట పాడుతుండంగ
చిట్టి! నీయేడ్పు విని దద్దరిల్లేను!
పడమటా సూర్యుండు కుంకేటివేళా
సందెకాంతులు కళ్లపండ గావేళా
వికసించి నవ్వేటి బీరపువ్వులలో
చిరినవ్వునీమోమె చూచి మురిసేను!

వెరిలోకము సద్దు మణిగిన్నవెనక
మెత్తన్నిమబ్బు పొత్తిళ్లలో వొదిగి
బజ్జుని మింట వుయ్యాల లూగేటి
చెందుర్ణి నీమేని పట్టబోయ్యేను!
మాయదారి నిదరి మచ్చుపొడిజల్లి
మనసు గొని దివ్యలోకాలన్ని దిప్పి
తుదకు దయచేసింది నా చిన్నితల్లి!
నీసన్ని ధనియేటి నిర్వాణసుఖము!

సంవత్సరాది

బాలభాస్కరా! అపుడే
వచ్చితివ ఉగాది యంచు
బంగరు కిరణాల దుస్తు
లం గడు మెరయుచు కులుకుచు?

గల గల మని వీచెడు చిఱు
గాలిపాట కలరియాడు
మావియాకులార! మఱచి
పోవుదురే యింతలోనె
పెన్నెలలో నాయెదపై
బన్నిండి భవద్దర్శన
మ్మున్న బ్రహ్మానందమ్మును
గను ముద్దుల నాబిడ్డను?

తోరణాల దూర నేగు
తొందరలో నున్నమిమ్ము
నాపబోను, లోలోనన
యీవేదన నడచికొనెద!

వేపకొమ్మలార ! నాల్గు
వేళల నా బిడ్డపైని
ప్రాణవాయువులను వీచి
బ్రోదికించెద రసుకొంటిని ! !

కాని శాస్త్రసిద్ధాంతము
కందని యొక మహాశక్తి
నాదుబిడ్డ గొంపోయెను
మీ దేమున్నది పాపము !

మినుకు మినుకు మినుకు మనుచు
మింట మెరయు చుక్కలార ?
చెప్పరేల మీలో నా
చిన్నితల్లి యెవ్వరొక్కో ?

చెప్పవద్దులే వరాల
కుప్పను కాపాడి మరల
నప్పగింపు డీ స్వర్గము
నందున మా కంతె చాలు !

అమృతకిరణ కన్నె మంగ
శపగిద బ్రోదికింప జాల

నైతి నంచు సిగ్గు జెంది
యథోగతిని బోయితివే ?

చాలును నీలాంచనమ్ము
లేల ? నేడు గాకయున్న
రేపైనను రావొక్కో
నీపస జగ మెఱుగనిదే ?

కన్నకడుప యేమి, నీకు
కలుగు నెట్టు లహార్నిశలు
కనలి పొక్కజేయు నాదు
కడుపుమంటవలని తపన ?

పోయినవత్సరపు సుఖము
బుల్లితల్లితోనె పోవ
నూతనసంవత్సరాది
సీతీరున వగవనాయె !!

నడమంత్రపు సిరి

క్రోయి లొకసా రొచ్చి కూసిపోయింది
మాయవానలు లోకమంత ముంచినవి

పం డొకటి చేతులో బడి జారిపోయె
మండువేసవికి చెల్లెండు జూపినవి
మెఱు పొకటి మింటిపై మెఱిసిపోయింది
ఉఱుములు భూమి నుల్లాత లూపినవి.

దీపావళి

(యమునాకళ్యాణి - జంపెతాళం)

లోకాని కుత్తత్త దీపావళీ
నాకుమాత్రము దివ్య దీపావళీ!
వేదాల నాథుడో
వేదాద్రి నరసింహ
దేవుడే నాయింట
దీపమైనాడు!
లోకాని కుత్తత్త దీపావళీ
నాకు మాత్రము దివ్య దీపావళీ!

వేద వృక్షములాగు
వేదాద్రి నీడ నా

వంశ వృక్షమ్మ్ల శా
శ్వతముగా నిలవాలి!
లోకాని కుత్తు త్త దీపావళీ
నాకు మాత్రిము దివ్య దీపావళీ!

జే జే లు

ఎవ్వ రను కున్నారొ ఎరగరా మీరు?
పాపాయి సాక్షాత్తు పరమాత్మ్నడండీ!
తరతరాలా గొప్ప తపసుజేశాము,
స్వామి నాటికి నేడు వర మిచ్చినాడు ఎవ్వ॥

ఎన్నో యుగాలుగా విన్నవించాము
ఇన్నాళ్ళ కీనాడు విన్నాడు మనివి! ఎవ్వ॥

వేదాధినాథుడే వెలిసి నాయింట
ఉయ్యాలతొట్టెలో ఊగుతున్నాడు! ఎవ్వ॥

చేతులెత్తండోయి జేజేలనండోయ్,
నరసింహదేవుడే నాచిట్టితండోయ్!
ఎవ్వ రనుకున్నారొ ఎరగరా మీరు?
పాపాయి సాక్షాత్తు పరమాత్మ్న డండీ!

పాపాయిలీలలు

(వాగీశ్వరీరాగము - జంపెతాళము - ఖండజాతి)

దినదినము పాపణ్ణి దీవించి పొండీ
దేవలోకములోని దేవతల్లారా!
నాపాప నిద్దట్లో నవ్వుకుంటాడు
ఆస్సెకాలాడేనో అప్సరలతోను? దిన॥
మాతండ్రి నిద్దట్లో మాటాడుతాడు
తెలియజెప్పేనేమొ దేవరాశ్నాలు? దిన॥
కన్నయ్య నిద్దట్లో కన్నుగిలికేను
వెట్టిలోకము జూచి వెక్కిరించేనో? దిన॥
వాగీశ్వరీ ప్రేమరాగ మాలించి
చిన్నయ్య బబ్బోర శ్రీరామరక్ష! దిన॥

ఉపశాంతి

వేదాద్రి శిఖరాన వెలిగేటిజ్యోతి
నాపూరిగుడిసెలో దీపమై వున్నె!

స్వర్గ పుద్యానాల వాసించు పూవు
నా మోటుచేతిలో నలిగిపోయేనె?

భూర్భువర్లోకాల బోయేటి పిట్ట
కటిక నాకౌగిటఖైదులో వున్నె?

పరమాత్ముడొ జగద్వ్యాపి పాపాయి
ఇరుకు నాగుండెలో యిమిడిపోయేనె?

జీర్ణం జీర్ణం

వేదాద్రి శిఖరాన వెలిగిన్న జ్యోతి
మినుకు మని కాసేపు కునికిపోయింది!

దేవలోకమునుంచి దిగినట్టె గంగ
వచ్చిన్న దారినే పట్టి మళ్లింది!

పంజరం దూరిన బంగారు పిట్ట
తలుపు దీ నేవేపొ తర్లిపోయింది!

కాపుర మొచ్చిన కన్ని పాపాయి
యిల్లు కాళీజేసి వెళ్లి పోయాండు!

అడవిసీమ

(వాయుసందేశమునుండి)

ఎండవేడిమి జగమెల్ల మండజేసి,
చండశాసనుడై ప్రజం జెండి తుదకు
కాలమైపోవ నవసానగతిని జెందు
కూరిరనరపాలునట్టుల కోష్ణకిరణు
డయ్యె సూర్యుండు, ఎల్లెడ నాకసమున
నెట్టి నౌకాంతితోడుత నెన్ని యెన్నో
వింతరంగులు కలియంగ వెల్లివిరిసె
నిరుపమాద్భుతశోభలు, నేత్రిపర్వ
మయ్యె నాకాంతి బ్రికృతి యత్యంత మపుడు.
అది మిగుల నందమౌ నొక యడవిసీమ
జానపద మెచ్చుటను చెంత గానరాదు.

నిర్మలంబును స్వచ్ఛమౌ నీటితోడ
నిరుగెలంకుల మింటికి శిరసు లెత్తు
నారికేళ వృక్ష్మాలనడుమ నుండి
యెడతెగని పాట బాడుచు నేగుదెంచు
నల నదీవాహమృదులగానమ్ము దక్క
వేరు శబ్దమ్ము లేవియుఁ వినబడ వట.

కఠిననియమములుగాక సత్కర్మనిరతు
లగుమహాబుషు లుండగా దగుపరిదేశ
మచట దుర్మార్గులకు సైత మలవడెడిని
సర్వసౌఖ్యంపుమూలమా శాంతగుణము.

వెన్నెలరేయి

(వాయుసందేశమునుండి)

ఇంతలో చందురుం డుదయించె మింట,
వెన్నెలలు జగమెల్లను వెల్లివిరియ
పాలసంద్రంబువోలె ధావళ్య మంది
పరికృతి వెలుగొండె కన్నులపండు వౌచు

మెత్తనౌ దూదిమబ్బులు మింట పర్వ
లెత్తుచుండెను చందురుం డొత్తుకొంచు
బోవుచును వెండి నునుపూత బూయుచుండ
నంచులకు వినూతనశోభ లలముకొనగ
పల్లవలతాతరు లవెల్ల తెల్లనయ్యె
వెండిరేకులు నదిపైన విస్తరిల్లి

అటునిటులు కదులుచుండెడు నలలతోడ
నాటలాడుచు నది కెంతో యందమిచ్చె

అంతటను నల్లుకొని కాంతి నతిశయిల్లు
నా విమలమైన వెన్నెల నడవిమల్లె
పొదలపైనుండి కమ్మని పూలతావు
లెల్లెడం జిమ్ముచును వీచె చల్లగాలి
చచ్చిపోయినవారికి సైత మట్టి
జీవ మిచ్చి మేను నిమిరి నేద దీర్చు
చల్ల నౌమలయపవనము మెల్ల వీవ
మేనిపై, నెమ్మన మెల్ల మెలకువ గనె.

ఎడబాటు

(వాయుసందేశమునుండి)

ఘోరచింతాగహనసీమ డారి గాన
కటు నిటులు చీకటిని బాళికులాడుచుండి
కడకు నిను గంచు భాగ్యంబు గంటి నింక
నీవె నా దిక్కు- నా యాశ నీవె సఖుడ!

అతివతో తిన్నగా సౌఖ్య మనుభవింప
లేదు లోక మోహనమగు లేమసొగసు
మఱపు రాకుండ తిరముగా మదిని నాటి
హృదయఫలకమ్మునైని చిత్రింపలేదు!
ఇంతలోనె నా మురిపెపు టింతితోడ
నేల నీ యెడబాటు జనించె సఖుడ!

చెవులపండువు సేసెడి చెలియవలపు
పలుకు దేనెల తమి గ్రోలి పరవసమ్ము
జెంద లే దింతలోనె నా చెలికి నాకు
నేల నీయెడబాటు జనించె సఖుడ!

నాతి నెయ్యంపుచిన్నెగా నాటినట్టి
వలపుతీగె లేజివుళ్ళు! మొలచి పూలు
పూయలే దింతలోనె నా పొలతితోడ
నేల నీయెడబాటు జనించె సఖుడ?

కలలొనైనను నెడబాటు గలుగునంచు
నించుకైనను మదిలోన నెంచ నకట!
సకియతో నెల్లకాలము సకలసుఖము
లనుభవించెదనల చెంతో యాసపడితి.

నోము

(వాయుసందేశమునుండి)

పూతకృష్ణానదీజలస్నాత యౌచు
సగము తడియారుచున్నవస్త్రమ్ము దాల్చి
శ్రీమమటంచు భావింపకే సంతసమున
గిరిశిఖర మెక్కి రామలింగేశ్వరునకు
భక్తి నభిషేక మొనరించి ప్రీముదితాంత
రంగయై వాసగృహము జేరంగబోవు
చేరి, పూజాగృహమ్మున గౌరిదేవి
పసుపు విగ్రహమును వేదిపై నమర్చి
పూల కుంకుమాక్షతలను బూజ చేసి
వానిలో కొంచెము శిరస్సుపైన దాల్చి,

మాతకు బ్రీణామ మొనరించి మహితభక్తి
దేవి కారగింపుగ నిడ్డి తీయజామ
పండు గైకొని ప్రేమమ్ము నిండుమదిని
తేనె లొలుక "అక్కా" యని దీనముగను
పంజరమునుండి పిలిచెను పంచెవన్నె
రామచిల్కకు దినిపించి, 'శ్యామవిభుని

చేతితోడ బెట్టకయె భుజింపుచుంటి
గాదె' యని గద్దదిక బల్కకాంత గనుమ!

ఆంధ్రవీథి

(వాయుసందేశమునుండి)

చుట్టు నున్నట్టి పర్వతాల్ పెట్టినట్టి
కోటగా నొప్పు బొబ్బిలికోటదరిని
గాండ్రు గాండ్రని తీండ్రించు తాండ్రిపాప
రాయు బొబ్బిలిపులి యని ప్రథితకీర్తి
గన్న వీరు దలచి మందగతిని బొమ్మ!
కళలకుం గవులకు హరికథకులకును
గాయకులకు పండితులకు గణకలకును
పుట్టిని ల్లదె! రణమున దిట్ట యయ్యు,
దొంగపోటున శత్రించే భంగపడిన
విజయరాముని నగరంబు, నిజము జెప్ప
దాని కీడగు పురము నెందేని గనవు!
చెంత జేరి సముద్రిమ్మ్ల చిందులాడ
ఇంపొసగు లతలతో సెలయేళ్లతోడ

రమ్య మైయొప్పు సింహాచలమ్మ్రపై న
భక్తవరదు సింహాద్రియప్పని భజించి
యచటి ప్రకృతివిచిత్రమ్ము లరసి చనుమ!

పావనక్షేత్రముల కెల్ల పావనమ్ము
మారి దక్షిణకాశియ్ అ పేర బరగు
పాదగయతీర్థమున గ్రుంకి భక్తితోడ
దగ్ధశవహావ్యధూపసంతర్పణమ్ము
కుక్కుటేశ్వరునకు జేసి మ్రొక్కి చనుమ!

పరమసాధ్వి పతివ్రత భర్తతోడ
సాగుమానము జేసిన సచ్చరిత్ర,
కాపుకోడలు క్షామమ్మ, కలియుగాన
బొందితోడ కైలాసము నందినట్టి
పుణ్యభూమి దర్శింపక పోకుమోయి,
కులము తీరెంచ నేటికి గుణము కల్గ!

కులుకులాడి, మాయావిని, క్రూరమదన
బాణహత, మారుతల్లి, తన్వాలచి విఫల
యై నిజేశునితో కల్ల లాడి, తనదు
కాలుసేతులు నరకింప, నేల గూలి
నట్టి సారంగధరుమిట్ట యదియె! అచట
చల్లగా వీచుమా, నీదు జాలి తెలియ!

ఇంద్రకీలాద్రి

(వాయుసందేశమునుండి)

అల్లదే ఇంద్రకీలాద్రి, ఆకసమ్మె
పైకెగయబారికు, నల్ల యా పార్థితగుడిసె
పార్థు డా శైలశిఖరాన పాశుపతము
బడయ శివుగూర్చి ఘోరతపమ్మె జేసె!

కార్యశూరతె దక్కి నిర్వీర్య లౌచు
కన్నభూమాతకును కళంకమ్మె గూర్చు
పరమనాస్తికు లిపుడు తపఃప్రభావ
మెల్ల బూటక మంచు నిందింతు రకట!

ఆనగోత్తమమున కధిష్ఠానదేవి
కనకదుర్గాభవాని లోకాలతల్లి
తొల్లి తన యుగ్రశక్తుల నెల్ల నొక్క
బాలసన్నాహ్యసి ఘనతపోబలముకతన
గోలు పడి, యెంటి నివసింప దాళలేక
స్త్రీజనోచిత కోమలప్రేమ చకిత
చిత్తయై, మొన్న మొన్ననే చెంత జేర
విభుని మల్లికార్జునుని రప్పించుకొనియె!

ప్రీతదయ్యును నా వధూవరులపేరిమ
నవనవానందజనక మై భువనతతికి
పరగ నిత్యకళ్యాణముక పచ్చతోర
ణముగ శోభిల్ల జేయు నన్నగవరమును !

ఆలయముపరిక్ర కొనే రగాధమైన,
దప్సరస్త్రీలు రాతుల నచట జలక
మాడి, దేవిని పూజించి వీడినట్టి
పసుపుకుంకుమ మక్షతల్ కుసుమము లవె !

ఆ కొలని చెంతనున్న గుహాంతరముల
యుగములాదిగ మునివరుల్ యోగనిరతు
లై నిమీలితలోచను లగుచు లోక
సంగ్రహార్థముగ తపమ్ము సల్పుచుందు!

అద్రిశిఖరమ్మునై కిరాతార్జునులు మ
హాహవ మొనరించిన యట్టిచోట
నేటికిని చిన్నె లగుపించు వాటివలన
విజయవాడ యంచు పురికి పేరు కలిగె !

చుట్టు నున్నట్టి పర్వతాల్ పెట్టినట్టి
కోటలై యొప్ప శాత్రవకోట్ల కెల్ల
మిగుల దుర్భేద్యమై పండువగుచు కనుల
కలరు మా విజయునివాడ, చెలిమికాడ !

కాలువలు నల్లడల నలంకారములుగ
జెలగ, జలయంత్రినిర్గత జలకణాళి
మౌక్తికాహారభూషిత మందిరాంగ
ణోల్లసత్ పుష్పవల్లుల నొప్పుపురము!
వారకాంతలు నివసించు వాడలందు
గాన నృత్తానుకర మృదంగములదైన
స్నిగ్ధగంభీర ఘోషము చెవులబడిన
తోడనే మేఘురవమంచు దోచు నీకు!
భాగ్యవంతులు మేడల పాన్పులందు
మండమతులట్లు పొరలాడుచుందు రకట!
అన్నమో రామచంద్రా యటంచు నెండ
నేడ్చు బీదవానికి నిల్వనీడలేదు!
కాంచుమా కృష్ణవేణి, దుర్గాంబ పైడి
ముక్కుపో గందుకొన పంత మూని వేగ
వచ్చు నాటోపముగ పరవళ్ళతోడ
చెంగలించుచు నార్చుచు భంగపడుచు!
ఇందరికీలాదిరి కాసింత సందు నీయ
కృష్ణవేణి మోమోట మింతేని లేక
చీల్చి భేదించి ప్రవహించు చెచ్చెర నడె
చనువునిచ్చిన నెక్కెను చంక కనగ.

నూజీటి పోతుగడ్డ

(వాయుసందేశమునుండి)

అడవిమార్గమ్మ లన్నింటి గడచి కడచి,
శర్వరీసార్వభౌము డపూర్వకీర్తి
వైభవోపేతు డౌచు చెల్వందుచుండ,
శుభ్రపుజ్యోత్స్న లవనిపై సుప్తి జెంద
గగనతలమున దూరాన గానిపించు
రజతశైలాగ్రిసదృశవిరాజమాన
రాజహార్మ్యాగ్రితలములు రాణువొప్పు
నప్పరాయనకేందుల యాటపట్లు!
చుల్కనగ జూడబోయెను సుమ్ము, మున్ను
మేకపిల్ల తోడేలితో మించి పోరి
నట్టి మేల్పోతుగడ్డ మా పట్టణమ్ము.
పరిధితవీరావతంసులవాస మయ్యె;
తల్లి మాకోటమహిష మ్మదయ తొలంగ,
వేణుగోపాలు డల్కవై వీడి చనగ,
పతియు బంధుగుల్కు వీడ ధృతి తొలంగి
వేఱుచందమై తోచెడు వెలదివోలె,
పూర్వవిభవచిహ్నమ్ములౌ బురుజు లెల్ల

కాలచక్రాహతి న్నేల గూలిపోవ,
నేడు శిథిలమ్ములై కోటగోడ లవిగొ,
పేదలై కనుపట్టుచు ఖేద మొసగు!
వేణుగోపాలు భక్తి సేవించి, పిదప
మాన్యులౌ మత్పూర్వ లమాత్యవరులు
ఆర్యధర్మపద్ధతియు లోకానుభవము
మెండుగ నెఱింగి, శీవితో నిండుసభను
రాచకార్యాలు దీర్చిన రచ్చచింత
నీడ నొక్కింత నిలిచి, మావీడు మున్ను
జెలగినట్టి చోటును గాంచి, చెలిమికాని
పూర్వవైభవమ్ము దలపోసి చనుమ!
పాయె నానాటిపూష్పాల వైభవమ్ము,
మాసె వారిపరాక్రమమహితదీప్తి,
కాలగతి మార్పు లెన్నేని కల్గుచుండు
చక్రినేమిక్రమమ్మైన జగతిలోన!
వేసవిక్ దాహముం గొన్న పిట్టలకును
దొన్నెల నీరు వోయించి, యెన్నతరము
కాని భూతదయక్ దోమకాటుగన్న
పసులు మేను రాచికొనగ బండరాళ్ళ,
గొల్లభామలు బరువైన చల్లకుండ

లమరు తట్టల దింప వీలైన యెత్తు
రాలదిమ్మ లెత్తించి, మార్గంబులందు
కడకు చలిబాధ వగచు నక్కలకుగూడ
వస్త్రదాన మొన్మసంగిన పరమధర్మ
మూర్తి, లోకాంతరవ్యాప్తకీర్తిచంద్రి
కావిరాజితు డుత్తమకవులు భక్త
వరులు యోగులు మొదలగువారిచేత
ననవరతము పొగడ్తల నంది మున్ను
అమితకీర్తి గొన్నట్టి ధర్మప్పరాయు
యశము విని మది నెంతయు నబ్బురపడి
అకట, అతడు నేడు లేడే,యని యార్తి గనెదు!
కాని, మదిని క్రీడాస్తి కల్గినేని
వాలుజడ వేసుకు గులాబివలువ గట్టి,
పొంకమౌ వేణి చామంతిపూలు ముడిచి,
ముద్దుమోమున నిల్వుగా బొట్టు వెట్టి,
పుక్కిట విడెమ్మ్లతో, నల్లిపొరలపైట
'సెంటు చేను కెకరమ్మ్ల కంచె' యన జెల్లు
పెద్ద లంగా పయిం దాల్చి, వీథు లూడ్చు
చును విటుల నోరచూపుల జూరగొంచు
చక చకను వచ్చు నాదాసి జారుపైట

పారదోలి నడివీథిని పట్టపగలు,
నల్లు రెదుటను దానికి న్నవ్వు బొట్లు
కల్గజేసి కౌతుకమును గాంచి చనుమ!
రమ్యముల్ ఫలభారనమ్రములైన
ఆమ్ర నారంగ సీతాఫలాదివనము
లందగించు కాషాయజలాశయపు
వర్ధితము లౌచు పురికి నల్వంకలందు!

కన్నెనోము

* (శాఫోగీతము)

కన్నెనై యెల్లపుడు కాలమ్ము బుత్తు
నీవు నా భర్తవు గావేని ప్రియుడ!
పరపురుషు డెవ్వడున్ బడయడు నన్ను
ఇప్పటికేని యిం కెప్పటికేని.
ఈ వొక్కడవె సుమ్ము యేరగాగలవు
అతిసుకుమార మీ యందంపుసుమము
అద్దుకు, దివ్యమౌ నగరుధూపమ్ము
బలె, దీనితావి గాపాడు మెల్లపుడు

* శాఫో, గ్రీసుదేశపు కవయిత్రి

నీవె సుమి నాప్రేమ నెమ్మనమ్మందు
జ్ఞాపక ముంచుకోగలవు, రాగల్గు
ఈకాలాల మోహమ్మ్ల, గర్వమ్ము, శాంతి,
రాగమ్మ్లతో పవిత్రి మొమ్మనర్పగదె!

ప్రణయ గానము

(శాఖోగీతము)

కదలేటి రెల్లులకన్న లోలను నేను,
వలపుచే నదిలోని జలమట్టు లైతి
మలయ వాయువుబోలి యలమె నీపాట నట్
ప్రియుడ! చపలంపు నాహృది యెల్ల వినెడు
ఇన్మో యనిన కృంగి, ఈవు మోద మ్మ్లంద
ప్రొద్దుతిరుగుడుపూపు బోలి పొంగుచును.

సౌందర్యపిపాస

(శాఖోగీతము)

ఆలల నురగలతోడి నాడేటిదేవ!
సర్వదానము లిచ్చు సందింపురాజ!

నను సృజించితివి నీ మనసొచ్చినట్లు
మిగుల ప్రేమించేటి మేటి శక్తిచ్చి
తిన్ని, నాచపలంపు హృదయ మేమందు
నిలను నందపువస్తువుల నెల్ల గోరి
కమలేందువదన నామముల రెండింట
నెది యందమైనదో యేర్పరుపలేము !

ప్రేమ తర్క ము

(శాఘోగీతము)

చావే మేలని యంటావే
దేవత లేటికి చావరురా ?
ప్రాణమె చేదని యంటావే,
బ్రితుకుదు రేలను దేవతలు ?
ప్రేమ వొట్టిదే యంటావే,
ప్రేమింతురేల దేవతలు ?
ప్రేమే సర్వ మ్మ్నంటావే,
ప్రేమింపకేమి సేతుమురా ?

ప్రేమ శక్తి

(కాఫీగీతము)

నిశ్చలసత్యముతో జతగూర్చిన
నెంతో శక్తివంతంబౌ ప్రేమము,
దేవత లైనఁ దాని ధాటికిని
లోబడి పోవలసినవారే,

చపలము వికటము సుండీ ప్రేమము
చంపెడు నొకమాటే, యొకచూపే,
కావున, జాగ్రత కాముకులారా,
యేవిధి ప్రేమల మెలగెదరో!

చుక్కలరాక

(కాఫీగీతము)

చెలియింటిముందర కల దొక్కమట్టి
దిన మెల్ల నట గాలి తీయగా బాడు
సంజ గూర్చుని కలిసి, చల్లనినీలి
నింగి చుక్కలరాక నీక్షింతు మచట.

వలపులజోల

(శాఘోగీతము)

నిద్దుర బోవే, ఓ చెలియా
నీ వలపుంబ్రియు కౌగిలిలో
మోటకాల్వయందున జీవజల
మ్ములు గుసగుసలాడుచు బోవ
మిణుగురు పురువులు వెన్నెల నిటు నటు
మిణుకు మిణుకు మని మెఱయంగ
నిద్దురబోవే ఓ చెలియా
నీ వలపుంబ్రియు కౌగిలిలో.

తుట్టిసౌఖ్యమె, కట్టా, త్వరలోనే
పిట్టలు లజ్జారవముల గూయ,
బాలభాస్కరుడు వనవృక్షమ్ములపై
వెలుగ నిదే వచ్చును కనుమా,
మానవసౌఖ్యమ్ముల కెల్ల పరి
మాణము గలదు గదే ఓ చెలియా?
నిద్దురబోవే ఓ చెలియా!
నీ వలపుంబ్రియు కౌగిలిలో.

పూలకిరీటము

(శాఘోగీతము)

పుప్పొలదండల గుచ్చవె చెలియా,
మవ్వపు నీకురుల జుట్టంగ
సల్లలితములౌ మొగ్గల సరముల
నల్లవె నీ మెత్తనిచేతులతో
పూలకిరీటము దాల్చినవారిని
పూజింతురు దేవత లని యందురు
పూలదండలను దాల్చనివారిని
పొమ్మనందురట ప్రేమను జూడకె
పుప్పొలదండల గుచ్చవె చెలియా
మవ్వపు నీకురుల జుట్టంగన్.

సర్వసమత్వము

(శాఘోగీతము)

వేగుచుక్కచే నోడినతారల
పోగుజేయు నా యంగారకుడు

వెన్నెల గొత్తెలమంద లగూర్చి,
బిడ్డలతల్లుల రొమ్మున జేర్చి,
లోకమున నెల్ల మృదువుం బ్రియమా
నా కన్నెయెదకు నన్నుం దార్చు.

ప్రియ నిరీక్షణము

(శాఘోగీతము)

గున్నమావి కొమ్మలందు గువ్వలు
గుసగుసలాడుచు నుండెఁ
వాడినయాకులు నిదుర జరించెడి
వాడల నాడుచునుండెఁ
ఇవ్వని మాఁడ్పెడు మధ్యాహ్న మెల్ల
నిల్లె కాచుకొనియుంటిఁ
సంజను గబగబ వచ్చు నీ యడుగు
చప్పుడు వినబడునా యంచుఁ.

ప్రియనిరీక్షణము

(శార్దూలగీతము)

వాడిన గులాబియాకు లన్నియుఁ
పడిపోయెను సోననీటిలోనఁ
కమ్మని పిల్లంగ్రోవులపాటలు
ఉమ్మరించు నిశ్శబ్దము జీల్చఁ
కాని నే నిటులె వీనుల నొగ్గుచు
కాచియుండ నెంతో యాత్రముతో
అల్లదె వాకిలి మెట్లపైన నీ
యడుగులచప్పుడు వినిపించెఁ.

ప్రియనిరీక్షణము

(శార్దూలగీతము)

గడియనక జామనక కాచి కూర్చుండి
నిశ్శబ్దమగుద్వార మీక్షించుచుండు
నీడలు గోడపై నాడుచుంబోవు
వీధి నడుగులసడి వినవచ్చుచుండె

ఆశయు సంశయ మ్మలమి నాడైన
యాలోలహృదయమ్మున నాడించుచుండె
ఎందరో యిండ్లకై యేగుదెంచెదరు
కాని నీ వింక దూరాన యుంటివిగా.

ప్ర ణ య స్మృ తి

(శాఘోగీతము)

*ము న్నొకతటి నా హృదయతల్పమున
పన్నుంటివి నీలరజత జ్యోత్స్నలు
నీ సౌమ్మ్యయగు నిర్మలప్రేమను
నిలపై తీవిని నడువంగ
పోయె న్నేడో చందుడు, చుక్కలు
బోయె, నిశీథము వోవుచున్నది,
వేళ దాటిపోయె, పాన్పుపై నే
వేసట నొంటిగ బడియుంటిన్.

---

* మున్నొకతరి నా హృదయతల్పమున
బన్నుంటివి నీలరజత్ర కౌముది

వరప్రసాది

(శాఫోగీతము)

పుట్టుదు రింతులు భూమిపై లెక్క
కందని యుగ యుగాంతరములదాక
ఎంత గాలించినా యీ పృథ్వి యెల్ల
నిను బోలు కన్నియ గనరాదు నిజము
చాలంగ బ్రేమించి సంతోష మొంది
వెఱ పన నెట్టిదో యెఱుగని మేటి
సమబుది యనెడు నుత్తమదాన మొసగి
నెలత! దేవతలు మన్నించిరి నిన్ను.

మేలిముసుగు

(జేబున్నిసా)

మేలిముసుంగు నే మీదికి దీయ
నే మేమి జరుగునో యె ట్లెఱుంగుదుము?
పికిలిపిట్టయు గులాబీపూవు మరచు
భక్తితో లక్ష్మీలావణ్యమ్ము గొలుచు

బ్రాహ్మణుం డా దేవి వదలి నా మోము
జూచి నాచెలువున బొక్కెడునేమొ?
కన్నుల కేరికి గానరాకుండ
పొదరింటిలో బలె పువ్వుగర్భమున
దాగియుండెడు సుగంధంబును బోలి
మదర్చితమ్ములౌ పద్యాల నడగి
యున్న నామోము గాంతురుగాక జనులు
మేలిముసుంగు నే నేల దీయవలె?

నిరాశ

(జేబున్నిసా)

అల సాలసమ్ములౌ హస్తమ్ములార!
పాణిశు కొగిలి బడయ్తె తిరిగ!
శుష్కించి యీరీతి జొక్కుటకన్న
విరిగిపోవుటయె మే లరసిచూడంగ.
దండుగమారి నేత్రములార! మీరు
కాంతు ని న్నేండ్లుగ గానరైతిరిగ!

భాష్పజడతను నిష్ఫలములౌకన్న
బొత్తలై పూర్తిగ పోవుటే మేలు.
కొరమాలినట్టి యో చిరిసోనలార!
చెలువుని నాపర్నిక్క జేర్పరై తిరిగ!
చిన్నతనమునాటి స్నేహితు లెల్ల
రకట తమ తమ తోర్పివ నరిగిరిగాదె!
వాడుగులాబిపూవా! యదృశ్యముగ
పుట్టినయట్టులే గిట్టిపోయెదవె?
పిర్రియునికిరీటాన వెలయంగలేక
మద్ధృదయసుమంబ! మంట గలిసితివె!

.....?

తురకను నేగాను, చి
ల్లర రాళ్లను గొలతుర్క
వరపేర్పియసిరూపము గని మొర్రికుచ్చు
భక్తి నామె డలతుర్క,
బాపడ నే గాను, య
జ్ఞోపవీతమును వీడి
ఈపగిది నామెజడను కంఠమున
నేమిపాడి తాల్పక?

అప్పచెల్లెళ్ళు

(రవీంద్రుని "గోటమాలి" నుండి)

నీళ్ళకోస మప్పచె
ల్లెళ్ళు పోదు రీదారిని
పువ్వుబోం ల్లిచటి కొచ్చి
నవ్వుకొందు రేలనో ?
చెలులు నీళ్ళ కేగునపుడు చెల్లచాటు నక్కచూచు
సరసు డున్న సంగతి వా రెఱుగుదు రేమో ॥నీళ్ళ॥

ఈదారిని బోవునప్పు
డేదో గుసగుసలాడెద
రిద్దరు, నా సరసుని గు
ట్టెరుగుదు రేమో ! ॥నీళ్ళ॥
సుందరు లిట కొచ్చినంత
బిందె లిటులు నటు లొరుగుచు
చిందిపోవు లోని నీ
ళ్లెందుచేతనో ?
చెలులు నీళ్ళ కేగునపుడు చెల్లచాటు నక్కచూచు
పురుషు గుండెతల్లడి వా రెఱుగుదు రేమో ? ॥నీళ్ళ॥

సకియ లిచటి కొచ్చినంత
నొకరి మొగము లొకరు చూచి
కులుకుచు చిరునవ్వు నవ్వు
గొందు లేలనో?
చెకచెకమని నడచెడు నా చెలుల నడకలోని నవ్వు
చెల్లచాటున నున్న పురుషుచిత్తమును కలంచుగాదె
నీళ్ళకోస మప్ప చె
ల్లెల్లి పోదు రీ దారిని

ప్రేమ రాజ్యము

(*Adaption.*)

లోకముతో మన కేటికె లోలాక్షీ! రా, పోదము!
జీవితంపు సంతసమున్న జెరిపి వంత గూర్చుపాడు
లోకముతో మన కేటికి, లోలాక్షీ, రా, పోదము.

సరసమా వసంతభాగ్యగరిమ మిగుల నుల్లసిల్లు
నడవులందు పండుఫలము గుడిచి మనము తనివిదీర
విచ్చినమందారపూల యచ్చమైన తేనెగ్రోలి
మచ్చమైక మొంది మేను మరచిపోయి తమకమ్మున

చెవికింపగు నాదముతో సెలయేఱులు శ్రుతి వేయగ
చివురుటాకుబోలువేళ్ళ చెలియ! నీవు వీణె మీటు,
సొక్కి జంతుజాలము విన, సొదల నన్ని పాఱదోలి
చేత నున్న విమలభావగీతపు పొత్తమ్ము విప్పి
శ్రీవణపేయ ప్రణయగీతి చవులూరగ నేను పాడ
కానన మే స్వర్గసీమకన్న సౌఖ్య మూగదె! యీ
లోకముతో మన కేటికి, లోలాక్షీ! రా పోదము.

కామాసుర

"జలజల పుని పాఱెడు నీ
సెలయేటిదరిం గూర్చుని
విలపించెద వేల నిటుల
చెలియ! చెప్పవే.

చిన్నవోయె ముద్దుమోము
కన్నులంట నీరు గారు
వన్నెతరిగి వాడె మేను
కన్నె! యేలనే?

చెట్టు చామ నల్లబాపె
పిట్ట లన్ని గూళ్ళ కేగు
చుట్టు నెల్లయెడలను చీ
కట్లు గ్రిమ్మెడ్డు."

"మొన్న తోట గంటి నొక్క
వన్నెకాని కామరూపు
కన్నుమణగుకాంతి, వాలు
గన్నులవానిన్.

తల కొక పూదండయు, చే
తులకు కంకణములు దెచ్చి
వలపు కలిగినటుల మెల్ల
కిలకిల కులికెన్.

ఎక్కించెను తేజీపై
నొక్కపైన గాంచ నతడు
పక్క కొఱిగి యీల వేసి
చక్కగ బాడన్.

మలగుపంట్లు గుడువ నిచ్చి
పలవడేనె మంచుపాలు,
తెలియనట్టి బాస జెప్పె
'వలతు ని' న్నని.

సెలయేటికి దెచ్చి నన్ను
వలవల బెగ్గిలి కలగుచు
వలపున నాకన్నుల ము
దుల నాలు గొనెఁ.
మెలమెల్లఁ జో కొట్టఁ
కలగంటిని - హా! ఘోరము!
విలయపుకల గంటిని యీ
సెలయేటిదరిఁ.

వెల్లబోవు రాకొమరులు
తెల్లవోయి చచ్చినట్టు
లెల్ల రనిరి 'కామాసుర'
పిల్లను బట్టెఁ'
వెలవెల బోవుచు కీడుఁ
దెలిపె వారి పెదవు లెల్ల
మెలకువయ్యె, పడియుంటిని
సెలయేటిదరిఁ.

జలజల మని పారెడు నీ
సెలయేటిదరిఁ గూర్చుని
విలపింపగ కారణముం
దెలియు మియ్యదే.

జీవితరహస్యము

ఈ జీవితమ్మ్రాన కేమర్థ మోయి
నామనోహర! ప్రియా! నారాజ! చెపుమ,
శరదంపు సూర్యునికిరణాలు నీదు
బంగారుశిరముపై బర్వియుండంగ.

చాందీతళుక్కు-ల సంజల నీదు
విమలస్వరం బిట్లు వినుపించుచుండ
మనుజుల క్రనుబ్రాయి మాయమ్మై చనిన
ప్రకృతిదా పరమరాహస్యమ్మ్రదేమి?

అదృష్టము

భాగ్య మ్మ్రది యనేక భంగుల మాఱు
సందర్శింపు తరగలచందంబు దోప
కాన నెమ్మ్రది తెల్వి గల్గియున్నపుడె
పానమ్మ్రు జేయు మావల నేమి యీనో!

ప్రణయ పారవశ్యము

సరుకుచెట్లను గాలి చల్లగా వీచె
వినతవ్వై యొడ్డుకుం జనియె కెరటమ్ము
నల్లనౌ నింగిపై నక్షత్రి మొండు
తేజరిల్లెను గొప్పదీపంబువోలె
కర్ణమ్ము జొరదయ్యె కడలిశబ్దమ్ము
శూన్యమ్మ్మలై తోచె చుక్కలుం గాలి
బంగారు నీ కురుల బొవుటా నాదు
వక్షస్థలమ్మ్మపై బర్వియుండంగ.

సమానావస్థ

కాంతిపక్షమ్ములతో గగనమ్మున
కడువడి బారెడు నో నక్షత్రీ!
ఇంతజెప్పరాదే ఈ రేయిని
నెచ్చట నీ పయనము నాపెదవో!
వాడి విన్ననౌ వదనముతోడుత
స్వర్గవీధి నొంటిబోవుచంద్రా!

ఏడ నీ యగాధనిశీధమ్మ్మున
తోడు లేక నిద్రింతువె చెపుమా
ఇలు వెడలింపబడినచుట్టమటు
లిల యెల్లను దిరుగు మందపవనా!
నిలుతు వింక నేకోటరమున నే
యలపయి వేగమ తెలియంజెపుమా.

జీవయాత్ర

జగతి నెల్లెడ వీచి చల్లనిచెట్ల
లలితమ్మ్మైన పల్లవములక్ పూల
సంచలింపగజేయు చల్లగాలివలె
తీరనికోర్కెతో తిరుగుదు కృష్ణ!

విశ్రాంతి యెరుగక వేదన స్రిక్కు
నాలోచనాయత్తమూ మదితోడ
మాధవా! నీదు గుమ్మము జేరువరకు
నీ జీవయాత్ర నెగ్గించెదనోయి!

భావిచింతనము

కాలచక్రము గతిగడచి, పరిపంచ
భావిభాగ్య మెల్లల పండినవెనుక
నానాటి కెవ్వరైన నడుగకపోరు
'శ్రీకృష్ణు డెవ్వరు చెప్పుమా' యంచు
భాగ్యవశమ్మున భావికాలాన
నమృతతుల్యములు జీవితభారనమ్ర
ములు నైన నాగీతములు విని రాధ
ప్రేమ మగాధ మం చెఱుగకపోరు.

ప్రేమ మా య

కల్ల గాదిది నమ్మగా దగు సకియ!
వంగెడు బంగారు వగిపైరువోలె
జలజల పరివహించు జలములవోలె
వనిత నా హృదయమ్మ్ము పడిలేచుచుండె.
ఆదృశ్య మైవచ్చు నాతనిశక్తి
వార్ధినుండి పరిచండవాయువుబోలె,
అతని దూరాన నరసిన యంత
కారణమ్మ్మును నెఱుంగకయె మొక్కెదను.

అవతారసమాప్తి

నీవు నెమ్మది నుంటి వేముంది చెప్ప?
నీవు మరణము నొంది తేముంది చేయ?
నీయాత్మ యా పరమేశుసన్నిధిని
జేరె నింకేముంది నేరుచుకొనగ?
నీ వంత మొంద నా కీజీవ మేల?
అర్థమ్ము లేని వైభవము కీర్తియును
కలిసి ముచ్చటలాడు చెలికాడు లేక
వేచి చూడందగు విభునీడ లేక!

బాలకృష్ణుడు

బంగారు పుష్పమ్మువలె ముద్దుగులుకు
చిన్నారి పొన్నారి చిట్టి నాతండ్రి
సకలసంపదలైన స్వారాజ్యమైన
నాచిన్ని కృష్ణుకన్నను నెక్కువౌనె?

మురళీకృష్ణుడు

వాయింపుమా మురళి వాయింపు కృష్ణ!
తుమ్మెదగండ్లు జుంజుమ్మని పాడు
శారదరమణీయు సందర్శింపురాజు
నానందమున నోలలాడుచున్నారు
వాయింపుమా మురళి వాయింపు కృష్ణ!
వాయింపుమా మురళి స్వచ్ఛముగ కృష్ణ!

పండ్లు పైరులు మిగుల బండియున్న వవె
రతిరాజు లోకసామ్రాజ్యమ్ము నేలు
నీవేళ చింతల కెడ మేడదోయి!
స్వచ్ఛమ్ముగా మురళి వాయింపు కృష్ణ!
వాయింపుమా మురళి వాయింపు కృష్ణ!

వి ర హ ము

ఏడ తిరుగాడెదవు కృష్ణా!
ఈ
వాడకే రావైతి కృష్ణా!
నీపైని మోహమున కృష్ణా!
నే
నిలువలేకుంటిరా కృష్ణా!
కాల్చుచున్నది జ్వరము కృష్ణా!
నా
కాలుసేతులు వడకు కృష్ణా!
ఆస లడుగంటెరా కృష్ణా!
ఆ
యాసమున బల ముడిగె కృష్ణా!
బాలభానునియట్ల కృష్ణా!
నీవు
వచ్చి న న్నలరింపు కృష్ణా!
వదనకాంతుల జిమ్మి కృష్ణా!
నా
పరితాప మార్పరా కృష్ణా?

వసంతాగమము

గున్నమావి తోటలోన
గువ్వ యొకటి గూడు కట్టి
సరసుడౌ వసంతు రాక
కొఱకు తమిని వేచియుండె.

కాని నామనమ్మ మిగుల
కలచుచు హృదయమ్మ్లోన
మరగువలపు తలపు నెవ్వ
రెఱిగింతురు నీకు కృష్ణ!

పగ లెల్లను ధాత్రీరమ
పచ్చనిపుట్టమ్మ్ల గట్టి
పసుపుపూల దాల్చి బాల
పవను గూడి తిరుగుచుండ

చల్లనైన చెట్టునీడ
నల్ల మలర గూరుచుండి
వనము కవల బారుసోన
పాటలు వినుచుందు కృష్ణ!

గోపబాలు లేనగు మోము

(కృష్ణకర్ణామృతమునుండి)

శైవుడనె, యించుకేని సంశయము లేదు,

భక్తి బంచాక్షరీమంత్రపఠన నేతు
నట్టు లయ్యు నతసీకుసుమావభాస
గోపబాలు లేనగు మోమె గోరు మనము.

తెలివిమాలి తెలియనైతి

(శంకరుని శివానందలహరినుండి)

దేవ దేవ! శంభో! నిను
తెలివిమాలి తెలియనైతి!
నిరతము భావమున దోచు
నీదు పాదసన్నిధి నా
చేతస్సరసిజ మర్పణ
జేసి సుఖము గాంచలేక,
ఘోరవిజనవిపినముల, గి

భీరపు కాసారముల వి
శాలశైలముల బడి పూ
జాకుసుమారము తిరిగెద,
దేవదేవ శంభో! నిను
తెలివిమాలి తెలియనైతి!

రామకథాసుధ

(శంకరుని రామకర్ణామృతమునుండి)

మార్గమందున మార్గమందున
వృక్షశాఖల రత్నవేదులు
వేదులందున వేదులందున
కిన్నరీబృందములగీతము,
గీతమందున గీతమందున
మంజులాలాపార్ద్రిగోష్ఠియు
గోష్ఠియందున గోష్ఠియందున
నీదుకథయే రామచంద్రా!

వృక్షమందున వృక్షమందున
వీక్షితములౌ పక్షిసంఘాల్,
సంఘమందున సంఘమందున
మంజులామోదార్ద్రివాక్యము,
వాక్యమందున వాక్యమందున
మంజులాలాపార్ద్రిగోష్ఠియు,
గోష్ఠియందున గోష్ఠియందున
నీదుకథయే రామచంద్రా!

సీతావిరహము

(రామవాక్యము)

ప్రాసాదమ్మున నీవే!
పథము పథమునను నీవే!
పృష్ఠభాగమున నీవే!
పురోభాగమున నీవే!
పర్యంకమ్మున నీవే!
పలుదిశలందున నీవే!
కనంబడెద, వౌర, వియో
గాతురమౌ నామదికిని.

అహో, యెంత చిత్రమైన
దగును నాదు చేతమునీ
రపరమేమి తోచదయ్యో
నతివమిన్న! సివుదక్క!
నీవే! నీవే! నీవే!
నీవే! నీవే! నీవే!
అఖిలజగతియం దీ యు
ద్వైతభావ మెట్టిదియో!

కొల్లాయి గట్టితే నేమీ,
మాగాంధి,
కోమట్టై పుట్టితే నేమీ? ॥కొల్లాయి॥
వెన్నపూసా మనసు
కన్నతల్లీ ప్రేమ
పండంటి మోమున
బ్రహ్మ తేజస్సు ॥కొల్లాయి॥

నాల్గు పరకల పిలక
నాట్యమాడే పిలక
నాలుగూవేదాల
నాణ్య మెరిగిన పిలక ॥కొల్లాయి॥

బోసినోర్విప్పితే
ముత్యాల తోలకరే
చిఱునవ్వు నవ్వితే
వరహాల వర్షమే ॥కొల్లాయి॥

చకచక నడిస్తేను
జగతి కంపించేను
పలుకు పలికితేను
బ్రిహ్మవాక్కేను ॥కొల్లాయి॥

కౌశికుడు క్షత్రియుడు
కాలేద బ్రిహ్మఋషి
నేడు కోమటిబిడ్డ
కూడ బ్రిహ్మర్షాయె ॥కొల్లాయి॥

గాంధీ ప్రభ

గాంధిమహాత్ముడు బయలుదేరగా కలకల నవ్వింది,
జగత్తూ, కలకల నవ్వింది ॥గాంధి॥

గాంధిమహాత్ముడు చకచక నడువగ కంపించి పోయింది,
భూదేవీ, కంపించిపోయింది ॥గాంధి॥

గాంధిమహాత్ముడు కన్ను విప్పగా గడగడ వణకింది,
అధర్మము, గడగడ వణకింది ॥గాంధి॥

గాంధిమహాత్ముడు నవ్వు నవ్వగా కన్నుల గట్టింది,
స్వారాజ్యం, కన్నుల గట్టింది ॥గాంధి॥

గాంధిమహాత్ముడు గొంతు విప్పగా, గణగణ మ్రోగింది,
ప్రణవము, గణగణ మ్రోగింది ॥గాంధి॥

గాంధిమహాత్ముడు స్వస్తి బాడగా కరముల దొరికింది,
మోక్షము, కరముల దొరికింది ॥గాంధి॥

ఈ జన్మము

ఈ జన్మ మిక దుర్లభమురా,
ఏ జన్మసుకృతమో ఈనాడు బ్రతికుంటి మీ॥

ఈశ్వరుడె గాంధిగా ఇల నవతరించాడు
అందులో మము గన్న, హిందూమాతకడుపున నీ॥

ధర్మదేవత మూర్తి దాల్చింది గాంధిగా,
కళ్లార మన మతని, గాంచి ధన్యుల మైతి మీ॥

భారతలక్ష్మికి, భాగ్యరేఖా గాంధి,
అతడె మననాయకు,డాయె నెంతటిభాగ్యమీ॥

ఈశోభ గనుభాగ్య, మే నోముపంటో,
ఈయజ్ఞములో చావు, యేపుణ్యఫలమో

ఈజన్మ మిక దుర్లభమురా,
యేజన్మసుకృతమో, ఈనాడు బ్రతికుంటిమీ॥

"వేణునాదము"

వేణునాదము మోగుతుందండోయ్
ఓ భక్తులారా
వేణునాదము మోగుతుందండోయ్ ॥వేణు॥

వేగుజామూ కోడికూసె
వేగుచుక్కా తూర్పున బొడిచె
వేగమె నిద్దురలేచి రండోయ్
వేళ మించీపోయేనండోయ్ ॥వేణు॥

భారతదేశపు దాస్యము బాపగ
పయన మాయె మోహనగాంధీ,
చాంలో జయమో తేలందే యీ
జన్మకు మళ్ళీ కనబడడండోయ్ ॥వేణు॥

భార్యల విడిచీ భర్తలు రండోయ్
భర్తల విడిచీ భార్యలురండోయ్
తల్లుల విడిచీ పిల్లలు రండోయ్
పిల్లల విడిచీ తల్లులు రండోయ్ ॥వేణు॥

పాపాలన్నీ పటాపంచలై
పరమేశ్వరుసన్నిధిలో జన్మము

ధన్యత జెందీ ముక్తిని బొందే
తరుణము దొరికెను మరి రాదండోయ్
వేణునాదము మోగుతుందండోయ్
ఓభక్తులారా!
వేణునాదము మోగుతుందండోయ్

"మత్తుమందు"

ఎవరేశారీ మత్తుమందు,
ఎన్నాళ్లదాకాను, ఈమొద్దునిద్దర ॥ఎవరే॥
నల్లమందైతేను, నాలుగ్గడియలవరకె
కల్లు మత్తైతే పది, గడియలవరకేను ॥ఎవరే॥
తాచువిషము కూడ, తగ్గేను మంత్రముతో
ఏదివ్యమంత్రముతో, యీమత్తు తగ్గేనో ॥ఎవరే॥
గాంధీమహాత్ముడు, కనిపెట్టినట్టి యీ
సత్యాగ్రహమంత్రముతో, మత్తు వదిలేనేమో
ఎవరేశారీమత్తుమందూ
ఎన్నాళ్లదాకాను యీ మొద్దునిద్దర? ॥ఎవరే॥

మా ల మా ది గ ల మొ అ

గాంధీమహాత్మ, గాంధీమహాత్మ,
కాచి రచ్చించు గాంధీమహాత్మ॥

సరకారువోరు, కరుకైనవోరు,
ఉప్పేరితేను తప్పేశినోరు ॥గాంధి॥

డబ్బుగలోరు, దరికి రానీరు,
ఈగోర మేమి మానేర మేమి? ॥గాంధి॥

మాలమాదిగలం, మనుసులం గామా?
కుక్కలకన్నా తక్కువయ్యామా ॥గాంధి॥

మామొఱాలించ, సామోరె దిక్కు,
ఆసామివోరి, అవుతారమైన
గాంధీమహాత్మ గాంధీమహాత్మ
కాచి రచ్చించు గాంధీమహాత్మ.

స్వ రా జ్య ల క్ష్మి పెం డ్లి

పోదాము స్వరాజ్యలక్ష్మిపెండ్లి జూడ
రారే రమణులారా! ॥

ముత్యాల ముగ్గులూ, రత్నాల తోరణాలు
మాణిక్యాల మంటపమటా,
మన లక్ష్మి పెండ్లికి ॥పోదాము॥

సందమై పెళ్ళిల్లంట, సదస్యులు దేవతలంట
ఊపే తలంబ్రాలటా,
మన లక్ష్మి పెండ్లికి ॥పోదాము॥

గాంధీ వశిష్ఠంట, కస్తూరమ్మ ముత్తైదంట
పరమాత్మ్నడే సాక్షిటా,
మన లక్ష్మి పెండ్లికి,
పోదాము స్వరాజ్యలక్ష్మి పెండ్లిజూడ
రారే రమణులారా!

జాతీయ పతాకము

పతాకోత్సవము సేయండీ
స్వతంత్రభారత జాతిచిహ్నమూ ॥ప॥

కొత్తవన్నెలూ కొత్తచిన్నెలూ
కొత్తజీవమూ కొమరొప్పంగా

నూతనభారతజాతికి భువిలో
ఖ్యాతీ జయమూ కలగాలంటూ ॥ప॥

వీరకేసరుల యెట్టినిరంగూ
దేశసేవకుల తెలనిరంగూ
భక్తులపాలిటి పచ్చనిరంగూ
బీదలపెన్నిధి రాటపుమెఱుపే ॥ప॥

అన్నిమతాలకు అన్ని తెగలకూ
ఆశ్రీయ మీజండా ఒకటేనోయ్
ప్రాణము పోతే పోనీ జండా
మానముమాత్రము మంటగలపక ॥ప॥

రాట్నము

సిగ్గు లేదా నీకు శిరము లేదా
అన్నమైనా లేక బీద లల్లాడుతుంటేను
సీతాశోక చిలుకలాగ సీమగుడ్డ కట్టితిరుగ ॥సి॥

పూటకూడులేని ప్రజకు రాట్న మొకటే పెన్నిధుండ
మోటంచు పవిత్రమైన రాటంఖద్దరు వెక్కిరింప ॥సి॥

అంగడిలో అన్నీ యుంచే అల్లుడినోట శనన్నట్లు
భాగ్యరాశి భారతభూమి పరదేశపు సరకులేల? ॥సి॥

బాపూజీ – మా బాప్

పోర్ బందర్ కొమటింట పుట్టినాడోయ్
పురుషోత్తముడు జగతి మెట్టినాడోయ్
కొత్త యేసు క్రీస్తు అవతరించినాడోయ్
కొట్టకె పగవాళ్ళపొగరు దించినాడోయ్

పోర్ బందర్ ॥

హిందూ పైగంబర్ జన్మించినాడోయ్
అల్లాహో అక్బరంటు అరిచినాడోయ్

పోర్ బందర్ ॥

చీమను సింహాసన మెక్కించినాడోయ్
రాతి నాతి జేసిన శ్రీరాముడేనోయ్

పోర్ బందర్ ॥

ధర్మముకై పాణి పందెమొడ్డినాడోయ్
తాళలేక శత్రువులూ తలకిందైరోయ్

పోర్ బందర్ ॥

చేతులు పైకెత్తి జేజే లనండోయ్
బాపుజీ పరిపంచపు మూబా పనండోయ్.

పోర్ బందర్ ॥

ప్రేమ కారణము

(సెలయేటి గానము నుండి)

కారణం బేమనందు నో కాంత, నీదు
ముద్దుమో మందమో, లేక, మోహపార
వశత నిటు నటు చలియించు వాలుకనుల
యందమో కెంపు పెదవులసంపు నుంచి
తొంగి చూచుచు వెంటనే తొలగి లోని
కేగుచును మోముసీమపై నిచట నచట
మెఱుపు మెఱిపించు మవ్వంపు చిఱునగవుల
చందమో, లేక ముంగురు లందమానో!

ప్రేమకుఁ గల్గుకారణం బేమనగల
మింతిరో నిన్నఁజూడ ప్రేమించుఁ జుమి!
ఇంతియేగాని వేఱ్వేఱ నెంచి చూచి
అందపుం దళుకులనె ప్రేమనందగలనె!

తెలియు మాత్మను ఆత్మను కలిపి కుట్టు
దారమే నాదు ప్రేమకు గారణమ్మ.

సహజలావణ్యము

(సెలయేటిగానము నుండి)

మోమునీరు సామాన్యమే, ముగుద, కురులు
ముడిచి, కుంకుమతిలకమ్మ మోమున నిడి
నంతనే యింత సొగ సెట్లు లబ్బె, జెప్ప
వే చెలి, వినంగ నామది వేడ్కవుట్టె.

తీగెదీపమ్మ దీప్తి నల్దెసల బర్వి
చదల చీకటి నిటు నటు కదలబాఱి
జేయుచుండ, నొయారమ్మ చెలగ నిలిచి
మాటలాడెడి నీసొరు మనము గొనియె
చెలియరో! దేవలోకమ్మ చెడెల వగు
లోపమేలేని యుత్తమరూపములను
గంటిగాని, యదేమొ నా కన్నులకును
నీదుమూర్తియె మోదమ్మ నించె, నిజము.

ఉత్తమాకృతి జీవసంపత్తి గలుగు
సహజలావణ్యమున కెట్లు సాటివచ్చు?